
# మనం

## ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్

సోమవారం | 30 | అక్టోబర్ | 2023 | పేజీలు : 10



# కాంగ్రెస్‌ను గెలిపించండి ...!

### మీ సంక్షేమం కోసం కాపు కాస్తాం...!!!

### – మున్నూరు కాపు ఆత్మీయ సమావేశంలో తుమ్మల, పొంగులేటి



**ఖమ్మం, అక్టోబర్ 29(మనం బ్యూరో):** మున్నూరు కాపు సంక్షేమానికి కట్టుబడి ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికిపది స్థానాలను గెలిపించుకొని తద్వారా సంక్షేమ భవన నిర్మాణానికి కృషి చేస్తామని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమావేశానికి వారిద్దరూ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కుటుంబ సభ్యులనుద్దేశించి తుమ్మల, పొంగులేటి మాట్లాడారు. రాష్ట్ర రాజకీయాల్లో మున్నూరు కాపుల పాత్ర ఆది నుండీ కీలకమని పేర్కొన్నారు. స్థానికంగా ఉండే ఒక ప్రజాప్రతినిధి మున్నూరు కాపు వర్గానికి చెందిన ఒక ముఖ్యనేతను పలుమార్లు ఇబ్బందులకు గురిచేసి పైశాచిక ఆనందం పొందారని, ప్రస్తుత తరుణంలో పెత్తందారీ వ్యవస్థకు ఆజ్యం పోస్తున్న సదరు ప్రజాప్రతినిధికి తగిన బుద్ధి చెప్పే అవకాశాన్ని కాపు సోదరులు వినియోగించుకోవాలని కోరారు. అత్యంత ప్రాభల్యం కలిగిన మున్నూరు కాపులు జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పది నియోజకవర్గాల అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు. అధికారంలోకి వచ్చాక మేలును మర్చిపోమని, తప్పకుండా కాపుల రుణం తీర్చుకుంటామన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి, తుమ్మల సమక్షంలో మున్నూరు కాపు నాయకుడు రాపర్తి రంగారావు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, యడవల్లి కృష్ణ, శెట్టి రంగారావు, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు జావెద్, బాలసాని లక్ష్మీనారాయణ, మద్దినేని బేబి స్వర్ణ కుమారితో పాటు మున్నూరు కాపు వర్గానికి చెందిన నాయకులు నరాల నరేష్ మోహన్ నాయుడు, కొత్త సీతారాములు, పసుపులేటి దేవేందర్, సముద్రాల శ్రీనివాసరావు, గంగిశెట్టి శ్రీను, తాళ్లూరి హనుమంతరావు, సంపటం నరసింహారావు, కల్లూరి సోమనాథం, పగడాల మంజుల, ప్రసన్న, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాది స్వరజన మతం.. నేను అందరి వాడను..

### బిసి ల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ..



**ఖమ్మం, అక్టోబర్ 29(మనం బ్యూరో):** ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అన్ని కులాలను, మతాలను గౌరవిస్తూ సమన్వయం చేస్తూ అందరికీ రాజ్యాధికారం అందే విధంగా పని చేస్తుందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మమత కళాశాలలో బిసి సెల్ నగర్ అద్యక్షుడు మేకల సుగుణ రావు అధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేసీఅర్ బిసిలకు ఇచ్చిన ప్రాధాన్యత అందరికీ తెలుసు అని అన్నారు. మనం అత్యధిక సంఖ్యలో రాజ్యాధికారం లో బిసి లకు ప్రాధాన్యతను ఇచ్చి గౌరవించుకున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి కబుర్లకు ఎవ్వరు మోసపోవద్దు అని, టిఆర్ఎస్ పార్టీ బీసీలు అభివృద్ధిని కోరుకునే పార్టీ.. బిఆర్ఎస్ పార్టీ బీసీల సంక్షేమాన్ని కోరుకునే పార్టీ అని అన్నారు. బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా ఇవాళ కాంపిటేటివ్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ప్రత్యేకమైన శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. కుల వృత్తులు ప్రోత్సహించే విధంగా బిసి కులాలకు రూ.లక్ష ను గ్రాంట్ రూపంలో పంపిణి చేయడం జరిగిందన్నారు. ఖమ్మంలో 2000 గజాల్లో బీసీ భవనాన్ని నిర్మాణం చేసుకున్నాం.. బీసీలకు అనేక రాజకీయ పదవులు, నామినేటెడ్, పదవులు ఇచ్చి గౌరవించుకున్నామని అందుకే ఎవరు ఏం చెప్పినా ఎవరు ఏం మాట్లాడినా వచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వమే అని చెప్పి చెప్పారు. ఎవ్వరికీ ఎలాంటి ఆందోళన లేదని వచ్చేది, గెలిచేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల నియోజకవర్గాల సమన్వయకర్త ఆర్‌జెసి కృష్ణ, మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, పగడాల నాగరాజు యాదవ్, ఏఎంసి చైర్మన్ దోరేపల్లి శ్వేత, వసంత బాబు, గౌతమ్ బాబా, బిచ్చాల తిరుమల రావు, తొట్టి కొమరయ్య, తగిళ్ళపల్లి శ్రీనివాస్, తీగల సతీష్ గౌడ్, కందాలా వీరేందర్ గౌడ్, నాగరాజు యాదవ్, నగేష్ యాదవ్, సుంకర నర్సింహారావు, ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు మామిడాల వెంకటేశ్వర్లు, గౌడ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమరాగాని వెంకన్న గౌడ్, విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు పరబ్రహ్మం, బిఆర్ఎస్ సెల్ రాష్ట్ర నాయకురాలు షేక్ షకీన, ముక్కాల రాజేష్, మోటే కుమార్, మాచర్ల ఏలాద్రి, దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిద్దా సాహెబ్, వట్టికోట అప్పారావు తదితరులు ఉన్నారు.

# మిర్యాలగూడ, వైరా సీట్లిస్తేనే పొత్తు

### – లేకుంటే ఒంటరిగానే పోటీ
### – రెండు రోజుల్లో పొత్తులు తేల్చాలి...
### – ఇంకా ఎన్నోమెట్లు దిగే పరిస్థితి లేదు..
### – రాజకీయ విధానాన్ని కాపాడుకునేలా నిర్ణయం
### – కాంగ్రెస్కు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆల్టిమేటం జారీ




**ఖమ్మం, అక్టోబర్ 29(మనం బ్యూరో):** కాంగ్రెస్ చెప్పినట్లుగానే మిర్యాలగూడతో పాటు వైరా అసెంబ్లీ సీట్లను సీపీఐ (ఎం)కు కేటాయించకపోతే లౌకిక శక్తులను కలుపుకొని విడిగా పోటీ చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. రెండురోజుల్లో ఏ నిర్ణయమైంది తెలపకపోతే తమ పార్టీ అధినాయకత్వం ఓ నిర్ణయం తీసుకుంటుందని, ఒకసారి నిర్ణయం తీసుకున్నాక వెనక్కు వచ్చేది ఉండదని హెచ్చరించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. లౌకికశక్తుల ఐక్యత కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జి మాణిక్రావు ఠాక్రే ప్రతిపాదన పెట్టారని, ఆ ప్రకారం తాము ముందుకు వెళ్తుంటే కాంగ్రెస్ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటికీ పది సార్లు ఎన్నికలు జరిగితే దానిలో 8 సార్లు భద్రాచలం స్థానాన్ని సీపీఐ (ఎం) దక్కించుకుందన్నారు. అయినప్పటికీ తాము ఆ స్థానాన్ని త్యాగం చేస్తున్నామని తెలిపారు. మిర్యాలగూడెం, భద్రాచలం, పాలేరు, మధిర, ఇబ్రహీంపట్నం స్థానాలను తమ పార్టీ కోరిందన్నారు. ఈ స్థానాలు కాంగ్రెస్తో పొత్తు కోసమో...లేక ఇతర పార్టీలతో పొత్తుకోసమో ఎంపిక చేసినవి కాదు..తమకున్న బలం దృష్ట్యా వీటిని ఎంచుకున్నామన్నారు. కాంగ్రెస్ నాయకత్వం మొదటి నుంచి ఒక మాట స్పష్టం చేస్తూ వచ్చిందన్నారు. భద్రాచలం తమ సిట్టింగ్ స్థానం... అందరూ అమ్ముడుపోయినా సరే అక్కడి ఎమ్మెల్యే మాత్రం నిబద్ధతతో పార్టీకి కట్టుబడి ఉన్నారని చెప్పుకొచ్చిందన్నారు. ఆయన సీటు మార్చడం తప్పుడు సంకేతాలిస్తుందని కాంగ్రెస్ చెప్పిందని, ఒకటి, రెండుసార్లు పట్టుబట్టినా వారు చెప్పిన దాన్ని గౌరవించామన్నారు. అప్పటికీ ఉదాహరణ చెప్పామని త్రిపురలో కాంగ్రెస్ అధ్యక్షుడు తమ పార్టీ సిట్టింగ్ సీటును కోరితే ఇచ్చిన ఉదంతాన్ని కూడా ప్రస్తావించామన్నారు. అయినా సరే వారు పట్టుబట్టారు..దీంతో భద్రాచలం స్థానాన్ని వదిలేశామన్నారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఒక్కస్థానమైనా ఇవ్వాల్సిందిగా కోరుతూ పాలేరు సీటు అడిగామన్నారు. ఒక దశలో వారు ఇచ్చేందుకు సముఖత వ్యక్తం చేసినా...ఆ తర్వాత మీడియాలో లీక్లు ఇచ్చారు...ఈ వార్తలు కాంగ్రెస్ పార్టీ 2లో..



# కందాళ ప్రచారం ప్రారంభం

### రాజుపేటలో తల్లిదండ్రులకు నివాళి



**కూసుమంచి, అక్టోబర్ 29( మనం న్యూస్ ) :** పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తన స్వగ్రామమైన కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో తల్లిదండ్రులకు నర్సింహారెడ్డి, మోహినీదేవి సమాధుల వద్ద నివాళులర్పించారు. అనంతరం కందాళ కమలాకర్ రెడ్డి ఇంటికి వెళ్లి కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి,సతీమణి విజయమ్మ ,కుమార్తె దీప్తి ,కుటుంబ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి వెంకటేశ్వర్లు ,ఎంపీపీ శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, జడ్పిటిసి ఇంటూరి బేబీ, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మ, కాసాని సైదులు, కిషన్, దోమల సంతోషం, దోమల వెంకులు, రామ సహాయం బాలకృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

# హామీలు నెరవేరిస్తేనే ఓట్లడుగుతా..

**– జనవరిలోనే ఆర్ సీసీ వాల్ నిర్మాణం – ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ కాలనీకి రోడ్లు, డ్రెయిన్లు**
**– కాంగ్రెస్ ను మించిన లౌకిక పార్టీ మరొకటి లేదు..**
**– నాల్గో తరగతి ఉద్యోగుల కాలనీ ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 29(మనం న్యూస్):** ' ఒక్కసారి ఎమ్మెల్యే అయితే చాలు.. అంతటితో ఆగిపోదాం అనుకునే మనస్తత్వం మీ శీనన్నది కాదు.. ఓట్లేసి గెలిపించిన ప్రజలను అట్టిపెట్టుకొని.. ఇచ్చిన హామీలను నెరవేర్చాకే మళ్లీ మీ మధ్యకు వస్తాను ' అని కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గం అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాటిచ్చారు. ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి సమీపంలోని ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. 20 ఏళ్ల క్రితం ఏర్పడిన నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీలో మౌలిక సదుపాయాలు కూడా లేవని, స్థానిక ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని కాలనీవాసులు పొంగులేటి దృష్టికి తీసుకువచ్చారు. మొన్నటి మున్నేరు వరద ముంపుతో తాము పడిన ఇబ్బందులను ఏకరువు పెట్టారు. దీనిపై స్పందించిన పొంగులేటి ' రాబోయేది ఇందిరమ్మ రాజ్యం.. కాంగ్రెస్ ప్రభుత్వం.. మీ అందరి ఆశీర్వాదంతో నేను పాలేరు ఎమ్మెల్యేగా ఎన్నికవుతా.. డిసెంబర్ లోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. ఆ వెంటనే జనవరిలోనే ఆర్ సీసీ వాల్ నిర్మాణం చేపడుతాం.. ఖమ్మం శివారులో గత ప్రభుత్వం నిర్మించిన చెక్ డ్యాం కారణంగానే మున్నేరు ముంపు తీవ్రత అధికంగా ఉంది. ఖమ్మం శివారు వరకు మున్నేరుపై ఎక్కడ చెక్ డాములు లేకుండా... బ్యాక్ వాటర్ పోటెత్తకుండా ఆర్సీసీ వాల్ నిర్మాణం చేపడతామని' అన్నారు. ఖమ్మం నగరానికి అనుకొని ఉన్నా కనీస వసతులకు కూడా నోచుకోకుండా ఉన్న నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీలో తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల ఏర్పాటు, తదితర సౌకర్యాలు మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు. ఈ ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యి ఆగిపోవాలని తాను అనుకోవడం లేదని, ప్రజాసేవ చేసుకునే వయసు తనకెంతో ఉందని అందుకే మరో మారు మిమ్మల్ని ఓటు అడగాల్సి వస్తే.. ఇచ్చిన హామీలు నెరవేర్చాకేనన్నారు. ' సర్వ కుల, మత సమ్మిళితంగా ఉన్న నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ వాసులకు నా విజ్ఞప్తి ఒక్కటే... బీఆర్ఎస్ కు ఓటేస్తే బిజెపికి ఓటేసినట్లే.. కాంగ్రెస్ ను మించిన లౌకిక పార్టీ మరొకటి లేదనే విషయాన్ని గుర్తెరిగి ఓటేయాల్సిందిగా ' విజ్ఞప్తి చేశారు. స్థానిక పాస్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని, రాష్ట్రంలో కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు సాధించాలని కాంక్షిస్తూ ప్రార్థన చేశారు. ఈ సమ్మేళనంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణకుమారి తదితరులు మాట్లాడారు. ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీ వాసులంతా పొంగులేటి కి మద్దతు తెలియజేశారు.

# తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేస్తాం

**నరేంద్ర మోడీకి బహుమతిగా అందిస్తాం**
**తెలంగాణలో బీసీ నాయకుని ముఖ్యమంత్రి చేసుకుంటాం**
**బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ శీలం పాపారావు**



**ఖమ్మం, అక్టోబర్ 29(మనం బ్యూరో):** తెలంగాణలో కాషాయా జెండాను ఎగురవేసి మోడీకి కానుకగా అందిస్తామని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ శీలం పాపారావు పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలో ఉన్న మినర్వా గ్రాండ్ హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సామాజిక న్యాయం బిజెపితోనే సాధ్యం అని,తెలంగాణాలో బిజెపిని గెలిపిస్తే బీసీ సామాజిక వర్గాలకు చెందిన నాయకుడిని ముఖ్యమంత్రిని చేస్తామని హామి ఇచ్చిన మోడీ అమిత్ షాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో అధిక సీట్లు బీసీ సామాజిక వర్గాలకు కేటాయించడం పట్ల నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వ పరిపాలనలో బీసీలకు సముచిత స్థానం ఉన్నదని, ఇతర పార్టీలు బీసీలను ఓట్ బ్యాంకుగా వాడుకుని వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. . ముఖ్యంగా ఖమ్మంలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు . బిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలకు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే రావాల్సిన బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం ఎమ్మెల్యే అభ్యర్థుల సీట్ల ప్రకటించాలని డిమాండ్ చేశారు . డబ్బు , అధికార వ్యామోహంతో బీసీలను, ఎస్సీ , ఎస్టీ ఇతర సామాజిక వర్గాలను అణగ తొక్కుతున్నారని అన్నారు. అధిక శాతం ఉన్న బీసీలను వదిలేసి అతి తక్కువ శాతం ఉన్న ఒకటి రెండు సామాజిక వర్గాలకే అత్యధిక సీట్లు కేటాయించడం పట్ల ఉద్దేశం ఏంటి అని ప్రశ్నించారు . రాజకీయ దోపిడీకి బీసీలు గురవుతున్నారని తెలిపారు . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక ఉద్దేశం సబ్ కా సాత్ , సబ్ కా వికాస్ , సబ్ కా విశ్వాస్ అనే నినాదంతో కట్టుబడి ఉన్నదని . సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు , రాజకీయ ఫలాలు మరియు ఏ ఇతర ఫలాలలను అనుభవించాలని ఉద్దేశంతో ముందుకు కొనసాగుతుందని తెలిపారు



. భారతీయ జనతా పార్టీలో బీసీలలో ఎవరినైనా అభ్యర్థిగా ప్రకటించిన అందరం ఒకే కుటుంబంగా కలిసికట్టుగా ఉండి గెలిపించుకుంటామని పేర్కొన్నారు . కావున సామాజిక న్యాయం కోరే బీసీలు , ఎస్సీ , ఎస్టీ సబ్బండ వర్గాలు అందరూ అంతా కలిసికట్టుగా ఉండి ఒకే తాటి మీదికి రావాలని కోరారు . ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్వాల నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల సత్యనారాయణ , జిల్లా ప్రధనకార్యదర్శి రుద్ర ప్రదీప్ , ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య యాదవ్ , జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్ , జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి , ఓబీసీ మోర్చా జిల్లా మహిళా అధ్యక్షురాలు దొడ్డ అరుణ , పార్టీ టూ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు , మండదపు సుబ్బారావు , పుల్లయ్య , మార్తి భద్ర ప్రసాద్ , వీరు గౌడ్ , సుధాకర్ , ఎదుల భద్రం , అంకటి పాపారావు , ఊరుకొండ ఖాదర్ , నరేష్ , శ్యామ్ ,రిగాన్ , జంగిలి రమణ , పసుమర్తి సతీష్ , సుదర్శన్ , శ్యామ్ రాథోడ్ , శ్రీదేవి , సుగుణ , మృత్యుంజయ తదితరులు పాల్గొన్నారు .

# మిర్యాలగూడ, వైరా సీట్లిస్తేనే పొత్తు

(మొదటి పేజీ తరువాయి)

లీకుచేసిందా...! లేక పత్రికలు ఊహించి రాశాయా? తెలియదుగానీ తమ్మినేని వీరభద్రం పట్టుదలతోనే చర్చలు ఆలస్యమవుతున్నాయి...అని ఓ పత్రికలో వార్తలు సైతం వచ్చాయన్నారు. తాజాగా మరో పత్రిక మిర్యాలగూడెం, వైరా రెండుస్థానాలు ఇస్తామంటే వైరాను కాదని పాలేరు కోసమే సీపీఐ(ఎం) పట్టుబడుతుందని మరో పత్రిక రాసిందని తెలిపారు. ఇవేవీ వాస్తవాలు కాదన్నారు. 27వ తేదీ ఉదయం పాలేరు సీటు ఇవ్వడం కుదరదని చెప్పి...కాంగ్రెస్ క్యాండిడేట్గా పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ప్రకటించిందన్నారు. అదేరోజు సాయంత్రం తమ పార్టీ కార్యదర్శివర్గ సమావేశం జరిగిందని తెలిపారు. దానిలో వైరా సీటును అంగీకరిద్దామనే నిర్ణయం జరిగిందని చెప్పారు. ఆ ప్రకారం మిర్యాలగూడెం, వైరా సీట్లను తీసుకోవడానికి సిద్ధమయ్యాయమన్నారు. దీనికంటే ముందు ఏఐసీసీ నాయకులు ఒకరు వైరా స్థానం నుంచి ఓ ఇండిపెండెంట్ పోటీ చేస్తారని, కానీ నచ్చజెప్పుతామని ప్రతిపాదన తీసుకొచ్చారన్నారు. 27వ తేదీ రాత్రి ఆ ప్రముఖ నాయకుడు, మాజీ మంత్రికి ఫోన్ చేసి వైరాకు అంగీకారం తెలిపామన్నారు. రేవంత్రెడ్డి, భట్టితో మాట్లాడిస్తామని ఆ నాయకుడు చెప్పారే కానీ ఆ తర్వాత ఏ ఒక్క నాయకుడు తనతో మాట్లాడలేదన్నారు. అయినప్పటికీ ఆదివారం ఉదయం తానే సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్కకు ఫోన్ చేసి వైరా తీసుకోవడానికి సిద్ధమని చెప్పానన్నారు. దానికి ఆయన స్పందిస్తూ మిర్యాలగూడతో పాటు ఇంకో సీటు ఎక్కడ ఇవ్వాలని ఆలోచిస్తున్నామని సమాధానం చెప్పారన్నారు. దీనిపై వైరా ఇస్తామని అన్నారు కదా..! అంటే తాము ఎప్పుడూ అనలేదని ప్రతిసమాధానం చెప్పినట్లుగా తెలిపారు. దీనిపై తాము సీపీఐ(ఎం) ఇచ్చే సీట్ల విషయం చెప్పండని ప్రశ్నించామన్నారు. దానికి వారు మిర్యాలగూడెంతో పాటు హైదరాబాద్ సిటీలో ఓ సీటు ఇస్తామని చెప్పినట్లుగా తెలిపారు. తామెప్పుడూ హైదరాబాద్లో సీటు అడగలేదు కదా! అని ప్రశ్నించామన్నారు. దీనిబట్టి సీపీఐ(ఎం)తో పొత్తు పట్ల కాంగ్రెస్కు సీరియస్నెస్ లేదని అర్థమవుతోందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ఆలోచించుకోవాలన్నారు. ఈ రాష్ట్రంలో బీజేపీ గానీ, బీజేపీ అనుకూల శక్తులేవీ గెలవొద్దని తాము ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ఆ ప్రాధాన్యతను గుర్తించి మిర్యాలగూడతో పాటు వైరా స్థానాన్ని ఇస్తే కాంగ్రెస్తో పొత్తుకు తాము సిద్ధమన్నారు. లేదంటే ఇంకా ఎన్నిమెట్లో దిగటం కుదరదన్నారు. భద్రాచలం నుంచి పాలేరు, అక్కడి నుంచి వైరా అన్నారు..ఇప్పుడు వైరా కూడా కాదంటే పొత్తు సాధ్యం కాదన్నారు. మరోవైపు మిర్యాలగూడ ఒప్పుకున్నా కాంగ్రెస్ అభ్యర్థిగా భావిస్తున్న ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారని తెలిపారు. అది చూసి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తమ పార్టీ జిల్లా నాయకత్వానికి ఫోన్ చేసి వైరాలో తాము కూడా స్వతంత్ర అభ్యర్థిని పెడతామని చెప్పుతున్నట్లు పేర్కొన్నారు. అస్సలు నాయకులు సీట్లు ఇవ్వకుండా పక్కదారి పట్టించే యత్నం...ఆ నియోజకవర్గ స్థానిక నాయకులేమో మా నాయకులు సీట్లు ఇచ్చినా మీకు మేము ఎసరు పెడతామనే రీతిలో వ్యహరిస్తున్నారన్నారు. మిర్యాలగూడెం, పాలేరు రెండు ఇవ్వడం అవసరం...ఈ రెండింటిలో పోటీ లేకుండా ఐక్యంగా గెలిపించాల్సిన అవసరం కూడా కాంగ్రెస్ నాయకత్వంపై ఉందన్నారు. కొందరు మీరైతే గెలవలేరని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు..కాంగ్రెస్ ఓట్లేస్తే తామెందుకు గెలవమని ప్రశ్నించారు. సీపీఐ(ఎం) లేకుండా ఆ స్థానాల్లో కాంగ్రెస్ ఎలా గెలుస్తుందన్నారు. ఈ జిల్లాలో కాంగ్రెస్, సీపీఐ(ఎం)కలిస్తే ఏంటో చూపించాలంటే ఆ పార్టీ నాయకత్వం ఇప్పటికైనా పునరాలోచించాలని కోరారు. ఆ రకంగా జరగని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విడిగా పోటీ చేయడం మినహా మరో మార్గం లేదన్నారు. ఇవేవీ లేకుండా తమ వెంట రమ్మంటే తాము రాజకీయాల కోసం, రాజకీయ విధానం కోసం ఉన్నామన్నారు. తమ ఆర్గనైజేషన్ను కాపాడుకునే బాధ్యత తమపై ఉందన్నారు. రాజకీయ విధానం, ఆర్గనైజేషన్ను కాపాడుకునే లక్ష్యంతో తప్పకుండా తాము ఆలోచన చేస్తామన్నారు. రేపటి వరకు చూసి, ఎల్లుండి రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం హైదరాబాద్లో ఉంటుందన్నారు. ఆ మరుసటి రోజే రాష్ట్ర కమిటీ మీటింగ్ ఉంటుందని, దీనికి పొలిట్బ్యూరో సభ్యులు హాజరవుతారని తెలిపారు. ఈ లోపు ఏ సీట్లు అనేది కాంగ్రెస్ స్పష్టం చేయకపోతే ఆ సమావేశాల్లో ఓ నిర్ణయానికి వస్తామన్నారు. ఒక్కసారి నిర్ణయానికి వచ్చాక సీపీఐ(ఎం) వెనక్కు తగ్గేది ఉండదని తమ్మినేని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, ఎం.సాయిబాబు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య, రాష్ట్ర నాయకులు బత్తుల హైమావతి పాల్గొన్నారు.

# రైతులుందరు బీఆర్ యస్ కి ఓటు వేయండి

**గోపాలరావు తో మాట్లాడిన ఎంపీ నామ నాగేశ్వరరావు**



**వైరా రూరల్, అక్టోబర్ 29(మనం న్యూస్):** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరావు అశ్వరావుపేట వెళ్తూ మార్గమధ్యలో వైరా మండలం స్టేజి పినపాక వద్ద ఆగిపోయిన ఆదర్శ రైతు తన్నీరు గోపాల్ రావు తో మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ కి రైతులందరూ మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి మోహన్ రావు, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున రావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, వర్తక సంఘం నాయకులు 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వర రావు తదితరులు ఉన్నారు

# నిరుద్యోగ యువతను విస్మరించిన పార్టీలకు గుణపాఠం తప్పదు

## ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలకు కదలిన యువత

**ఖమ్మం, అక్టోబర్ 29(మనం న్యూస్):** రెండురోజుల పాటు హైదరాబాద్ లో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర రెండవ మహా సభలకు ఖమ్మం జిల్లా కేంద్రం నుండి పెద్ద సంఖ్యలో యువత కదలి వెళ్ళింది. రాష్ట్ర మహాసభలకు బస్సులు ద్వారా వెళ్తున్న వారికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఏఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ లు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్, దేశంలో అధికారంలో ఉన్న మోడీ పూర్తిగా నిరుద్యోగులకు చేసిందేమి లేదని తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ తెలంగాణ ఏర్పడితే ఇంటికో ఉద్యోగం ఇస్తామనడంతో రాష్ట్రం వస్తే నిరుద్యోగులు బ్రతుకులు మారుతాయని పన్నెండు వందల మంది విద్యార్థుల ఆత్మ బలిదానాల చేసుకున్నారని వారి ఆత్మ బలిదానాల పలితంగా రాష్ట్రం ఏడితే పదేళ్ల పాలించిన కేసీఆర్ ఉద్యోగ కల్పన చేపట్టలేదని నాడు రాష్ట్రం కోసం నిరుద్యోగులు బలిదానం చేసుకున్నారని నేడు ఉద్యోగ అవకాశాలు రాక ఇచ్చిన నోటిఫికేషన్లు అన్ని అవకతవకలు జరగడంతో ఆత్మ బలిదానాల చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అధికారంలో ఉన్న మోడీ సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉద్యోగ నియామకాల ఊసే లేదని ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్లో జరిగే తెలంగాణలో ఏఐవైఎఫ్ రాష్ట్ర రెండవ మహాసభల్లో నిరుద్యోగులను విస్మరించిన పార్టీలకు ఎన్నికల్లో గుణపాఠం




చెప్పడానికి మాహా సభలు వేధిక కానున్నాయని హెచ్చరించారు. హైదరాబాద్ మహాసభలకు వెళ్ళిన వారిలో,ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు గణపారపు ఉపేందర్, పాలేరు నియోజకవర్గ కార్యదర్శి రెబ్బగొండ్ల గోపి, జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, బొడ్డు యూకయ్య, అబ్బూరి మహేష్, గణేష్, సుకుమార్ తదితరులు ఉన్నారు.

# అవకాశవాద, మతోన్మాద శక్తులను ఓడించండి : సిపిఎం

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 29(మనం న్యూస్):** రాబోయే ఎన్నికల్లో అవకాశవాద బీఆర్ఎస్ ను మతోన్మాద బిజెపి ఎంఐఎం ను చిత్తుచిత్తుగా ఓడించి లౌకికవాద ప్రజాస్వామి శక్తులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఖమ్మం రూరల్ మండల ఇంచార్జ్ వూరడి సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండల పరిధిలో ని ఆరెంపుల జోన్ సమావేశం ఆరెంపుల గ్రామంలో పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు ఇంటిదగ్గర దండ్యాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం రోజు జరిగింది.ఈ సమావేశంలో వూరడి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల అలంమిస్తుందని సెప్టెంబర్ నెల వరకు బిజెపిని విమర్శిస్తూ తన బిడ్డను కాపాడటం కోసం బిజెపికి బీటింగా మారారని విమర్శించారు. మతోన్మాద రాజకీయాలు చేస్తున్న ఎంఐఎం టిఆర్ఎస్ కు బి టీముగా మారిందని ఇట్లాంటి అవకాశవాద రాజకీయాలు చేసే వారిని ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. జోన్ కన్వీనర్ పెరుమాళ్ళపల్లి మోహన్ రావు మాట్లాడుతూ జోన్ పరిధిలో అర్హులైన పేదల నుండి ఆరెంపుల బారుగూడెం కొండాపురం చింతపల్లి గ్రామాల నుండి జూలై నెలలో అధికారులు ఇళ్ల స్థలాలు కావాల్సిన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వ భూమిని కూడా గుర్తించి హద్దులు ఏర్పాటు చేశారని వెంటనే అధికారులు స్పందించి దరఖాస్తులు స్వీకరించిన గ్రామాలలో అధికారులు పంపించి లబ్ధిదారు గుర్తించి ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని లేని పక్షంలో ఇళ్ల స్థలాలు లేని లబ్ధిదారులచే ఇళ్లస్థలాలు ఆక్రమింప చేస్తామని హెచ్చరించారు. జోన్ పరిధిలో ఉన్న అధికమైన వారందరికీ దళిత బంధు బీసీ



బందు గృహలక్ష్మి పథకం మైనార్టీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి లు వల్లూరి సీతారాంరెడ్డి జి నాగయ్య ఎల్లయ్య వెంకటేశ్వరరావు మరియు జూన్ సభ్యులు రవికుమార్ తిరపయ్య వెంకటయ్య సాదక్ ఉప్పలయ్య రమేష్ శ్రీనివాసరావు నాగేశ్వరరావు పాషా తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ఊసరవెల్లులా బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు

- పూటకో పార్టీ మారుస్తారు
- ప్యాకేజీ నాయకులు మనకొద్దు
- మీ బిడ్డగా వస్తున్నా.. ఆశీర్వదించండి
- వైరా బీఎస్పీ అభ్యర్థి బానోత్ రాంబాబు నాయక్



**ఏన్కూరు, అక్టోబర్ 29(మనం న్యూస్):** రోజుకో పార్టీ మారుతూ, పూటకో మాట చెబుతూ కాలం వెల్లదీస్తూ ప్రజలను మభ్యపెడుతున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు 2023 ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని వైరా నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని బానోత్ రాంబాబు నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని ఒంటిగుడిసె, భద్రుతండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు మండలంలో పది సంవత్సరాల నుంచి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు రాకా అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై బిఎస్పి అభ్యర్థి రాంబాబు నాయక్ స్పందిస్తూ వైరా నియోజకవర్గ ప్రజలు 2009 నుండి వేరు వేరు పార్టీల నాయకుల పరిపాలన చూశారని, ఎక్కడ చూసినా అంతా అవినీతి, అక్రమాలు, భూకబ్జాలే దర్శనమిచ్చాయని, సామాన్య ప్రజలకు ఒరిగిందేది లేదన్నారు. ఏ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన, ఏ ఎ ా రీ ్ట అధికారం ఉంటే ఆ పారీ ్టలకు అమ్ముడ ు పోత ా ఊసరవెల్లుల్లా రంగులు మార్చుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే వారి అనుచరుల ఆగడాలతో వైరా నియోజకవర్గమంతా సర్వనాశనమైందని, మళ్లీ బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే నియోజకవర్గాన్ని బంగాళాఖాతంలో కలిపేస్తారని దుయ్యబట్టారు. నీతి నిజాయితీతో ఉంటూ ఉన్నత విద్యను చదివిన వ్యక్తి పేదప్రజలకు సేవచేయాలనే ఉద్దేశంతో 2023 ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ఒక్కసారి తనకు అవకాశమిచ్చి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. మాయపూరిత, చేతకాని, అమలు గాని మేనిఫెస్టోతో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్య పెట్టాలని చూస్తుందని, ఇప్పటికే తెలంగాణ నాలుగు లక్షల కోట్ల అప్పుల్లో మునిగిందని, మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రాన్ని అమ్మే పరిస్థితులు వస్తాయని ఆరోపించారు. ప్రజలంతా ఒక్కసారి ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఎన్నికల తర్వాత స్వలాభం కోసం అమ్ముడుపోయే నాయకులను శాశ్వతంగా ఇంటికి పంపించాలన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ అధ్యక్షులు మాడుగుల శరత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ సెక్రెటరీ తంబర్ల నరసింహారావు, ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు బానోత్ రజిని, మంతెన ప్రవీణ్ కుమార్, పండు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వేల కోట్లతో అభివృద్ధి చేశా...

## మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం, అక్టోబర్ 29(మనం న్యూస్):** ఖమ్మం నగరాన్ని వేలకోట్లతో అభివృద్ధి చేశానని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం పట్టణం లోని 16, 19డివిజన్ లలోని శ్రీరామ్ నగర్ రోడ్ నంబర్ -13లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం శ్రీనివాస్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ గోళ్ళపాడు సుందరీకరణ, ట్యాంక్ బండ్ లు, కొత్తూరు బ్రిడ్జి, సీసీ రోడ్స్, ఇంటింటికి మంచి నీరు, 4లైన్స్ రోడ్లు ,సెంట్రల్ లైటింగ్ డబల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఇలా ఎన్నో చేశామన్నారు. మున్నేరు సైడ్ వాల్, బ్రిడ్జి సీసీ రోడ్స్ ఇంకా చేయాల్సివి ఉన్నాయని తెలిపారు. మరొక్క అవకాశం ఇవ్వండి ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. మీకు అందుబాటులో ఉండే వ్యక్తిని, ఎక్కడ నుంచో వచ్చిన వారిని నమ్మవద్దని కోరారు. ఈ సమావేశంలో మేయర్ పి నీరజ, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్‌జెసి కృష్ణ, కార్పొరేటర్లు మేడారాపు వెంకటేశ్వర్లు, మక్బుల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి పలువురు కాంగ్రెస్ లో చేరిక



**కూసుమంచి, అక్టోబర్ 29 (మనం న్యూస్) :** కూసుమంచి మండలం లాల్ సింగ్ తండాకు చెందిన పలువురు బీఆర్ ఎస్ నాయకులు భూక్య కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్లో చేరారు. వీరికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పొంగులేటి శీనన్న, కాంగ్రెస్ పార్టీ మీకు ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్లో చేరిన వారిలో ఇద్దరు వార్డు సభ్యులు ధరావత్ హచ్చా, గుగులోతు వసంత శ్రీను, నాయకులు బాదావత్ గ్యామా, హత్తా, గుగులోతు సురేష్, శ్రీను, గుగులోతు భాస్కర్, మల్సూర్, ధరావత్ లాల్ సింగ్, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఎస్సీ కమ్యూనిటీ భవనాల అవినీతిపై విచారణ జరిపించండి

## టిఎస్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు పెరంపల్లి నాగార్జున



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 29(మనం న్యూస్):** పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన 50 ఎస్సీ కమ్యూనిటీ భవనాల నిర్మాణాలలో జరిగిన అవినీతి, అక్రమాలపై, తక్షణమే విచారణ జరిపించాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. 50 ఎస్సీ కమ్యూనిటీ భవనాల కోసం మంజూరైన నాలుగు కోట్ల యాభై లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిన గాని, సంబంధింత పర్యవేక్షణ అధికారులు, కాంట్రాక్టర్లతో కుమ్మక్కై భవనాలను తూతూ మంత్రంగా నిర్మించి దళితుల ఆత్మగౌరవం దెబ్బతీశారని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పెరంపల్లి నాగార్జున ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎస్సీ కమ్యూనిటీ భవనాలపై విచారణ నిర్వహించాలని, సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# మునిగేపల్లిలో కందాళ ఘన స్వాగతం

**కూసుమంచి,అక్టోబర్ 29(మనం న్యూస్):** కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామంలో మొదటిగా బీఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదు ఏళ్ల నుంచి మీరందరు నన్ను చూస్తున్నారు. ఆరోజు చెప్పినట్టుగా మీకందరికీ అందుబాటులో ఉన్నానన్నారు. కూసుమంచిలో అందుబాటులో నేను, మా కుటుంబ సభ్యులు అందుబాటులో ఉంటున్నాం. ఎవరికి ఇబ్బంది వచ్చినా కచ్చితంగా మీ ఇంట్లో పెద్దదిక్కుల మీ సేవ చేశా. బయటి వాళ్లు వచ్చి మేము అది చేస్తాం, ఇది చేస్తాం అని మీకు మాయమాటలు చెప్తున్నారు. మోసపోకుండి, వేరే వాళ్ళ మాటలు నమ్మకుండి, మీ బిడ్డనైన నన్ను మరొకసారి మనస్పూర్తిగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ శ్రీనివాస నాయక్, జడ్పిటిసి ఇంటూరు బేబీ , వైస్ ఎంపీపీ కంచర్ల పద్మ, మల్లేడు వెంకటేశ్వరరావు ,రామసాయం బాలకృష్ణారెడ్డి ,చాట్ల పరశురాం, అంబాల శ్రీనివాస్ ,నెల్లూరు వీరభద్రం, వాసంశెట్టి వెంకటేశ్వర్లు , టిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా,



పడిశాల గోపి, అందాల విజయమ్మ, మోరే ప్రశాంతు , ఓ శ్రీనివాసరెడ్డి, కొక్కరేని సీతారాములు ,కొక్కిరేణి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# 31 మధిరలో సిపిఎం సన్నాహక సమావేశం

**ఎర్రుపాలెం, అక్టోబర్ 29(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30 వ తారీఖున నిర్వహించే సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలలో మధిర నియోజవర్గం నుండి సిపిఎం అభ్యర్థి పోటీ చేసే విషయమై చర్చించటానికి పార్టీ సభ్యులతో సన్నాహాక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సిపిఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య ఆదివారం తెలిపారు. మండల కేంద్ర మైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనం నందు ఈ నెల 31 వ తారీకు మంగళవారం మండల కమిటీ సభ్యులు గ్రామ శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు సానుభూతి పరులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సిపిఎం పార్టీ ఏ పార్టీతో సీట్ల సర్దుబాటు లేదని ఒంటరిగానే రాష్ట్రంలో పోటీ చేస్తుందని మంగళవారం ఉదయం 10 గంటలకు సభ్యులందరూ సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# శాసనసభ్యులు ఒక్క అవకాశం ఇవ్వండి

## బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు

**మధిర, అక్టోబర్ 29 (మనం న్యూస్ ):** మధిరమండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ దాచేపల్లి ముత్యాలు ని ప్రత్యేకంగా కలిసి ఎమ్మెల్యేగా విజయం సాధించే విధంగా నన్ను ఆశీర్వదించండని టిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల రాజు ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కమల రాజు ని ముత్యాలు ఘనంగా సత్కరించి శుభాశీస్సులు తెలియజేశారు. కమల రాజు గ తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాలతా వెంకటరెడ్డి, టిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కనుమూరు వెంకటేశ్వరరావు, కపిలవాయి జగన్ మోహన్ రావు , పల్లె పోతుల ప్రసాద్



రావు , డోకుపర్తి సత్యంబాబు , భువనగిరి నారాయణరావు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# పాల్వంచ లోఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన బీజేపీ

**పాల్వంచ, అక్టోబర్ 29 (మనం న్యూస్):** బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతల చెరువు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొత్తగూడెం అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి విజయం సాధించాలని పెద్దమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం పాల్వంచ పట్టణ పరిధిలోని బసవతార కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ బిజెపి పార్టీని బలపరచాలని, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా చింతలచెరువు శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే అత్యధిక జనాభా కలిగిన బీసీ ని ముఖ్యమంత్రిని చేస్తామని హామీ ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ నిరంతృత్వ విధానాల వల్ల తెలంగాణ రాష్ట్రం అధోగతి పాలైందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని, కాబట్టి తెలంగాణ ప్రజలందరూ బిజెపి అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షులు మానుపురి ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి రాపాక రమేష్ జిల్లా జిల్లా అధికార ప్రతినిధి బీమాల్



కుమార్ , ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు వలపు మురళి యాదవ్ యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తాటికొండ కళ్యాణ్ అతను అధ్యక్షులు తోకల నర్సుదాస్ నాయకులు కృష సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గ స్థాయి ముస్లిం ఐక్య సంఘం ఆవిష్కరణ



**మధిర, అక్టోబర్ 29(మనం న్యూస్):** వ్యవసాయ మార్కెట్ యార్డు మధిర నందు జనాబ్ మౌలానా షేక్ ముజాహిద్ అధ్యక్షతన ముస్లిం ఐక్య సంఘం సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో మధిర నియోజకవర్గస్థాయి ముస్లిం ఐక్య సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులుగా జనాబ్ మౌలానా షేక్ ముజాహిద్, ఉపాధ్యక్షులుగా జనాబ్ షేక్ హుస్సేన్, జనరల్ సెక్రటరీగా జనాబ్ షేక్ అబ్దుల్ మజీద్, ట్రెజరర్ గా జనాబ్ షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, జాయింట్ సెక్రటరీగా జనాబ్ సయ్యద్ కరీం ను ఎన్నుకున్నారు.అదేవిధంగా బోనకల్ మండల కమిటీ అధ్యక్షులుగా జనాబ్ షేక్ మహబూబ్ పాషా, కార్యదర్శిగా జనాబ్ షేక్ షాజహాన్ మరియు ఇతర సభ్యులను ఎన్నుకొనడం జరిగింది. ఎర్రుపాలెం మండలం కమిటీ అధ్యక్షులుగా జనాబ్ షేక్ బాసిత్ అలీ, కార్యదర్శిగా జనాబ్ షేక్ రఫీ ను మరియు ఇతర సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా మధిర మండల కమిటీ అధ్యక్షుడిగా జనాభా షేక్ గాలి, ఉపాధ్యక్షులుగా జనాబ్ ఎండి జమీర్, కార్యదర్శిగా జనాబ్ ఎస్ కే సైదులు మరియు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సంఘం యొక్క నామకరణమైన ముస్లిం ఐక్య సంఘం అనే పేరును మరియు సంఘం యొక్క లోగోను ఆవిష్కరించారు.

## మృతులకు నివాళులర్పించిన మదన్ లాల్

**ఏన్కూరు, అక్టోబర్ 29(మనం న్యూస్):** మండల పరిధిలోని ఏన్కూరు, గంగుల నాచారం గ్రామాల్లో అనారోగ్యంతో మృతి చెందిన మృతులకు వైరా బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్



లాల్ ఆదివారం నివాళులర్పించారు. ఏన్కూరులో ఉమ్మినేని విశ్వనాథం, గంగుల నాచారంలో ముక్తి శేఖర్ మృతి చెందగా విషయం తెలుసుకొని వారి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి అంజలి ఘటించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశ కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, సర్పంచులు వర్స మల్లేష్, చిర్రా రుక్మిణి వెంకన్న, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, నాయకులు మాదినేని అశోక్, పొన్నం హరికృష్ణ, భూక్య బాలాజీ, వేముల రమేష్ బాబు, ఏరువ నవీన్, ముదిగొండ నాగేశ్వరరావు, పఠాన్ జలాల్ ఖాన్, సుధాకర్, శివకృష్ణ, అజ్మీర రైలు, శంకర్, వంశీ, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు




**మధిర, అక్టోబర్ 29 (మనం న్యూస్ ):** మధిర శ్రీరస్తు కల్యాణ మండపం నందు వాసిరెడ్డి శివాజీ మానవరాలి ఓనీల అలంకరణ వేడుక ఆదివారం నిర్వహించారు .ఈ వేడుకలో మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయాకర్ , మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగశెట్టి కోటేశ్వరరావు , కోఆప్షన్ సభ్యులు రాఘవరావు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# సబ్బండ వర్గాల గొంతుక ఎర్రజెండాను అసెంబ్లీకి పంపాలి

– దగాకోరు కేసీఆర్కు ఇవి చివరి గడియలు
– అసెంబ్లీ ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చాటుదాం
– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 29 (మనంప్రతినిధి):** సబ్బండ వర్గాల గొంతుకను చట్టసభల్లో వినిపించేందుకు ఎర్ర జెండా ప్రజా ప్రతినిధులేనని, ఈ ఎర్ర జెండాను చట్టసభకు పంపాల్సిన భాద్యతను అన్ని వర్గాల ప్రజలు స్వీకరించాల్సిన అవసరం ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో ఆదివారం జరిగిన సిపిఐ భద్రాది జిల్లా, ఖమ్మం జిల్లాల ఉమ్మడి కార్యవర్గ సమావేశం, కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిదిగా హాజరై మాట్లాడారు. గడిచిన పదేళ్ళ కాలంలో రాష్ట్రంలో విచ్చలవిడి పాలన సాగిందని, పేదల పక్షాన గొంతు విప్పే నాదుడే కరువయ్యాడన్నారు. మంద బలంతో అరకొరగా ఉన్న ప్రతిపక్షాల గొంతు నొక్కి ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. కుర్చీని పదిలం చేసుకునేందుకు ఇబ్బడి ముబ్బడిగా సంక్షేమ పథకాల పేరుతో మెనిఫెస్టో విడుదల చేశారని, గత రెండు పర్యాయాల పాలనలో సంక్షేమ పథకాల అమలులో చతికలబడిన కేసీఆర్ ప్రభుత్వం మరోసారి ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కెందుకు కుట్ర చేస్తున్నారన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ దళిత ముఖ్యమంత్రి హామీ మొదలు దళితబంధు వరకు దళితవర్గాలను మోసం చేస్తూనే కేసీఆర్ పాలన సాగిందని, తాజాతా గృహలక్ష్మి పథకమంటూ ప్రవేశపెట్టి మరో మోసానికి తెరలేపాడని విమర్శించారు. కేసీఆర్ ప్రవేశపెట్టి ఏ పథకమూ అర్హులైన పేదల దరిచేరలేదని, కేవలం గులాబీ దండు జెబులు నింపడానికే పథకాలు ఉపయోగపడ్డాయని ఆరోపించారు. కాశాయ పార్టీతో అంతర్గత ఒప్పందం చేసుకొని కమ్యూనిస్టులను దూరం చేసుకున్నాడని ఇదే కేసీఆర్ పతనానికి నాంది కానుందని, ఈ దాగాకోరు కేసీఆర్కు ఇవి చివరి గడియలేనని, డిసెంబర్ 3 తర్వాత కేసీఆర్ ఫామ్ హౌజ్కి పరిమితం కావడం ఖాయమన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి గెలిసేది కమ్యూనిస్టు పార్టీనేనని, వుమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇతర నియోజకవర్గాల్లో కమ్యూనిస్టుల పాత్రే కీలకం కానుందని స్పష్టం చేశారు. సమావేశంలో సిపిఐ భద్రాది, ఖమ్మం జిల్లా కార్యదర్శులు ఎస్ కె.సాబీర్ పాషా, పోటు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, మహ్మద్ మౌలానా, దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు మిర్యాల రంగయ్య, మున్నా లక్ష్మి కుమారి, బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, కల్లూరి వెంకటేశ్వర్రావు, కె.సారయ్య, ముత్యాల విశ్వనాథం, నరాటి ప్రసాద్, జితేందర్ రెడ్డి, ఎర్రబాబు, జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, ఎస్.కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులు, కర్షకుల కోసం బిఆర్ఎస్ ఎనలేని కృషి

– సింగరేణి కార్మికులు కోసం ఉద్యమాలు చేసి న్యాయం చేశా – సింగరేణి కార్మిక ప్రాంతాల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వనమా



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 29 (మనంప్రతినిధి):** సింగరేణి కార్మికుల కోసం బిఆర్ఎస్ పార్టీ ఎనలేని కృషి చేసిందని, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. మీకు నేనున్నా, ఎవరు అధైర్య పడొద్దు, ఇళ్ల స్థలాలు రాని వారిని ఆదుకుంటా, ప్రతి కుటుంబానికి న్యాయం చేస్తా, సింగరేణి కార్మికులు, కార్మిక కుటుంబాలతో అవినాభావ సంబంధాలు ఉన్నాయి. నాకు ఏ వ్యక్తికి అన్యాయం జరగకుండా చూసే బాధ్యత నాది అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సింగరేణి కార్మిక ప్రాంతాలైన రుద్రంపూర్,గౌతమ్ పూర్, ధన్బాద్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. తొలత రుద్రంపూర్ లో వనమా వెంకటేశ్వరరావుకు మహిళలు, కార్మికులు, కార్మిక కుటుంబాలు, కాంట్రాక్ట్ కార్మికులు, నాయకులు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. రుద్రంపూర్ లోని శ్రీ సీతారామ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వనమా అక్కడి నుంచి అమరవీరుల ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇక్కడ కార్మికులు కార్మిక కుటుంబాలు,ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికులు కర్షకుల కోసం బిఆర్ఎస్ పార్టీ ఏనలేనికృషి చేసింది అన్నారు. సింగరేణి పరిరక్షణ కోసం బిఆర్ఎస్ ఎన్నో వసతులను సమకూర్చిందన్నారు. సింగరేణి కార్మికులు కర్షకుల కోసం ఉద్యమాలు చేసి న్యాయం చేశానన్నారు.సింగరేణి కార్మికులు కార్మిక కుటుంబాలతో తనకు వినలేని సంబంధం ఉందని, ఇక్కడున్న ప్రతి కుటుంబం తనకు తెలుసని తాను ఎం ఎల్ ఏ గా గెలిచిన నాటి నుంచి ఈ ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానన్నారు. ఉమ్మడి కార్మిక వాడలుగా ఉన్న 7 ఇంక్లైన్, 9 ఇంక్లైన్, 8 ఇంక్లైన్ ప్రాంతాల్లోని నిర్వాసితులకు ఇండ్ల స్థలాలు ఇప్పియడంతో పాటు ఇంటి నిర్మాణాలు చేయించిన ఘనత తనదే నన్నారు. 7 ఇంక్లైన్ నిర్వాసితులకు రామవరం పాటు లోతు వాగులో ప్రాంతంలో ఇండ్ల స్థలాలు ఇప్పించానని ఇళ్ల నిర్మాణానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించానని పేర్కొన్నారు. ప్రస్తుతం అదే సింగరేణి నిర్వాసితులైన మాయాబజార్,వనమా నగర్, ఎస్ ఆర్ టి ఏరియా ప్రాంత వాసులకు సైతంఇంటి స్థలాలను ఇప్పించిన ఘనత తనదేనన్నారు.ఈ ప్రాంతాలలోని ప్రజలు ఇంటి స్థలాలు రాలేదని ఎవరు కూడా అదే రేపొద్దున నేనున్నానని ధైర్యం చెప్పారు వనమా. ప్రతి ఇంటిలోని వ్యక్తికి తాను అండగా ఉంటానని, ప్రతి కుటుంబం తన కుటుంబమేనని ఎవరు కూడా అదే పడద్దని అందరికీ న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. కెసిఆర్ ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు.గతంలో అభివృద్ధి చేశాను కార్మికులు కార్మిక కుటుంబాలకు అండగా ఉన్నాను నిర్వాసితులను ఆదుకున్నాను నీ ఆశీర్వాదం ఉంటుందని ఎన్నికల బరిలో నిలిచాను ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఎన్నికల్లో గెలిచిన వెంటనే 100 రెట్లు అధిక ఉత్సాహంతో చాలెంజిగా పనిచేస్తానని నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు టీబీజీకేఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తే పీడీ యాక్ట్

....లక్ష రూపాయల ఫైన్



**బూర్గంపహాడ్, అక్టోబర్ 29 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండలంలో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ముందుగా బెల్టుషాపులపై కొరడా ఝుళిపించాలని నిర్ణయం తీసుకుంది. ఇకనుంచి బెల్టుషాపులు నిర్వహిస్తే బెల్ట్ తీస్తామని.. సంకేతాలను ఇచ్చిన ఎక్సైజ్ శాఖ ఒక సమావేశం నిర్వహించి హెచ్చరించింది. బూర్గంపాడు మండలంలో బెల్టు షాపులు, గుడుంబా నియంత్రణకు నడుంబిగించింది. బెల్ట్ షాపుల నిర్వాహకులకు వార్నింగ్ ఇచ్చారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ముందు బెల్ట్ షాపులు లేకుండా చెయ్యాలని కంకణం కట్టుకుంది. బూర్గంపాడు ఎక్సైజ్ శాఖ అందులో భాగంగా బెల్టు షాపుల నిర్వాహకులను పిలిచి వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. అంతేకాదు బెల్టుషాపులు నిర్వహించటం వల్ల ఎలక్షన్ టైం లో అనవసరమైన ఇబ్బందులు పడతారని, ఎలక్షన్ కమిషనర్ బెల్టు షాపుల నిర్వహణ పై చాలా సీరియస్ గా ఉందని వారికి అవగాహన కల్పించింది. ఒకవేళ ఎవరైనా బెల్టుషాపులు నిర్వహిస్తే పిడి యాక్టు పెట్టి, లక్ష రూపాయలు ఫైన్ వేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించింది.

## ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలకు తరలి వెళ్లిన యువజన సంఘం

– జండా ఊపి బస్సును ప్రారంభించిన పోటు ప్రసాద్, దండి సురేష్




**ఖమ్మం రూరల్, అక్టోబర్ 29(మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం గ్రామం నుంచి ఏవైఎఫ్ రెండవ రాష్ట్ర మహాసభలకు జిల్లా యువజన సంఘం నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. ఇక్కడి నుంచి బయలుదేరిన బస్సును సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి నాన బాల రామకృష్ణ ,ఉపాధ్యక్షుడు ఘనపరపు ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి మహేష్ ,సహాయ కార్యదర్శులు మామిళ్ళ శ్రీనాథ్ రెడ్డి , మల్లబోయిన ఉపేందర్ ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, యువజన సంఘం సభ్యులు దండి రమేష్ , మామిడాల కిరణ్ ఉన్నారు.

## అన్ని మతాలకు అగ్రస్థానం బిఆర్ఎస్ ప్రాధాన్యత

ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న రేగా కాంతారావు




**బూర్గంపహాడ్, అక్టోబర్ 29 (మనంన్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామపంచాయతీ లోని కల్వరి మార్గం గ్లోరీయస్ చర్చ్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. చర్చ్ ఫాదర్ వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని మతాలకు సముచిత స్థానం ఇచ్చి అందరిని గౌరవించిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి మతానికి ప్రత్యేక గుర్తింపుని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. నేటి కాలంలో క్రీస్తు బోధనలు ఆచరణీయమని తెలిపారు. శత్రువునైన క్షమించే గొప్ప గుణం ఉండాలని క్రీస్తు బోధించారని సాటి మనుషుల పట్ల ప్రేమ కరుణ సహనం అనే దయా గుణాలు అనివార్యమైందని అన్నారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రజలందరికీ లభించాలని ఆకాంక్షించారు.

## ఫోటోగ్రాఫర్ల నూతన కార్యవర్గ ఎన్నిక



**దమ్మపేట, అక్టోబర్ 29 (మనం న్యూస్):** దమ్మపేట మండలం ఫోటోగ్రాఫర్ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం దమ్మపేట మండలం పట్వారి గూడెం గ్రామంలో రైతు వేదిక వద్ద అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా నల్లపు ప్రభాకర్ ప్రధాన కార్యదర్శిగా కుంపటి సత్యం. ట్రెజరర్ గా గండికోట వేణు. మండల గౌరవ అధ్యక్షులుగా కందిమల్ల శోభన్రావు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు మారుతి ప్రకాష్, జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వి రామకృష, జిల్లా ట్రెజరర్ బి అనిల్ చేతుల మీదుగా జరిగింది. అదేవిధంగా చల్లగింపు గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ పెంటయ్య గత ఆరు నెలల క్రితం ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ జరగగా కాలు చేయి విరిగి మంచానికే పరిమితం కాగా ఆదివారం రోజు ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నుంచి పదివేల రూపాయల చెక్కును ఆయన కుటుంబానికి అందజేశారు.

# నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోండి..

... అన్నపురెడ్డిపల్లి ఫ్లాగ్ మార్చ్ ... కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 29(మనం న్యూస్):** రానున్న శాసనసభ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైనా అన్నపు రెడ్డిపల్లిలో పోలీస్ శాఖ ఆద్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... స్వేశ్చయుత పోలింగ్ కోసం ప్రతి యొక్కరు సహకరించాలన్నారు. ఎన్నికల్లో క్షణిక ఆవేశాలకు పోయి పోలీస్ కేసుల్లో ఇరుక్కోవద్దన్నారు. ఎన్నికల సమయానికి ప్రశాంత వాతావరణం కల్పించేందుకే పోలీస్ శాఖ లాంగ్ మార్చ్ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో రాజకీయపార్టీలు, నాయకులు సమావేశాలు, ప్రచారం కోసం కచ్చితంగా అనుమతులు తీసుకోవాలన్నారు. చెప్పుడు మాటలు విని కార్యకర్తలు, నాయకులు గొడవలకు పోవద్దన్నారు. చట్టానికి అన్ని రాజకీయపార్టీలు, నాయకులు సమానమన్నారు. 18 ఏండ్లు నిండిన వారు ఇప్పటికైనా ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎన్నికల కమీషన్ ప్రవర్తన నియమావళిని ప్రతి యొక్కరు తూచ తప్పకుండా పాటించాలన్నారు. కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారి వెంకటేశ్, జూలూరుపాడి సిఐ ఎం శ్రీనివాస్, ఎస్సు షాహినా , ఎస్సు మాచినేని రవి, అశ్వరావుపేట డివిజన్ పోలీస్ అధికారులు, సీఆర్పీఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అశ్వరావు పేట బరిలో స్వతంత్ర అభ్యర్థిగా వెంకట ముత్యం నాయకపోడు

### ఏకీగ్రీవంగా తీర్మానించిన నాయకపోడు సంఘం

**దమ్మపేట, అక్టోబర్ 29(మనం న్యూస్):** దమ్మపేట మండలం గాంధీనగరం గ్రామంలో అశ్వరావుపేట నియోజకవర్గం ఆదివాసి నాయకపోడు సేవా సంఘం నియోజకవర్గస్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో అశ్వరావుపేట నియోజకవర్గం ఆదివాసి నాయకపోడు సంఘం సభ్యులు, సర్పంచులు, వివిధ పార్టీలో ఉన్న నాయకపోడు కమ్యూనిటీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చలు సమావేశాలు అనంతరం 2023 శాసనసభ ఎన్నికలలో నాయకపొడ్ కమ్యూనిటీకి చెందిన అభ్యర్థిని ఎమ్మెల్యే బరిలోకి దింపాలని నిర్ణయించినట్లు వాళ్ళు తెలిపారు. అశ్వరావుపేట నియోజకవర్గం లో వారి కమ్యూనిటీ జనాభా ఎక్కువగా శాతం ఉన్నప్పట ికీ వివిధ రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకింగ్ మా( తమే ఉపయోగించుక ంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తూ ఈసారి బరిలో నారంవారి గూడెం సర్పంచ్ మనుగొండ వెంకట ముత్యం నీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెడుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి మనకొండ వెంకట ముత్యం మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు చిట్టి తల్లి సేవా సమితి అంబులెన్స్ ద్వారా సేవలందిస్తున్నట్లు, ఈ సేవలను మరింత రెట్టింపు చేస్తూ ప్రతి పేద, బలహీన అన్ని వర్గాలకు సేవలు అందించడానికి కృషి చేస్తానని, కమ్యూనిటీ తరఫున అభ్యర్థిగా పెద్దలందరి నిర్ణయానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. హాజరైన సంఘ పెద్దలు మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజక వర్గంలోని నాయకపోడ్లుతో పాటు ఓసి, బిసి, మైనార్టీలంతా స్వతంత్ర అభ్యర్థి మనుగొండ వెంకట ముత్యానికి ఓటు వేసి గెలిపించాలని వారు కొరారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గం ఆదివాసి నాయకపోడు సంఘ పెద్దలు కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ సంపాదనతో ఓట్లు కొనాలని చూస్తున్నారు

అధికార పార్టీ అభ్యర్థి విచ్చల విడిగా డబ్బులు వెదజల్లుతున్నారు
ఎన్నికల అధికారులు పర్యవేక్షణ లేదు
చర్యలు తీసుకోవటం లేదు
టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్

**భద్రాచలం, అక్టోబర్ 29( మనం న్యూస్):** భద్రాచల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను వంచించి మోసం చేసి, అక్రమంగా ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా పెట్టిన సొమ్మును బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు చేరవేసి ప్రజల ఓట్లను అక్రమ సొమ్ముతో కొనాలని చూస్తున్నారని అన్నారు. భద్రాచల ప్రాంతాన్ని అనేక రూపాలలో మోసం చేసి,అభివృద్ధికి నోచుకోకుండా చేసి, సమస్యలను తీర్చకుండా గాలికే వదిలేసిన ఈ బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఓట్లు అడగటానికి వెళితే తరిమికొడుతున్నారని తెలిపారు. కెసిఆర్ అక్రమంగా సంపాదించిన సొమ్మును సూట్ కేసుల ద్వారా అందుకున్న భద్రాచ లం అభ్యర్థి, తన అభ్యర్థిత్వన్ని వ్యతిరేకించిన తన సొంత పార్టీ నాయకులను, తనను వ్యతిరేకిస్తున్న ప్రజలను ఉజ్జగించి కొనడానికి ఉపయోగిస్తున్నారని దుయ్యబట్టారు. ఇంత యదేచ్చగా అధికార బిఆర్ఎస్ అభ్యర్థి డబ్బుల పంపకాలు నడుపుతున్న,ఎలక్షన్ కమిషన్ అధికారులు ఎవరు కూడా వారి మీద చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు.కానీ తెలంగాణ రాష్ట్రంలో,భద్రాచల నియోజకవర్గంలో ఎన్నికల సంఘం నుండి వెలువడిన ఏఒక్క నియమ నిబంధనను పాటించడం లేదని విమర్శించారు. తక్షణమే ఎలక్షన్లో నిర్వహించే ఉన్నత అధికారులు భద్రాచల నియోజకవర్గంలో ఎలక్షన్ నియమాలను ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచల నియోజకవర్గ ప్రజలను బిఆర్ఎస్ నాయకులు ఎన్ని విధాలుగా మభ్యపెట్టిన సరే,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య ని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు దృఢ సంకల్పంతో ఉన్నారని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగల శ్రీనివాసరెడ్డి,అడబాల వెంకటేశ్వరరావు,బలుసు నాగ సతీష్,ఇందుల రమేష్,రాజుగారు, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,రాగం సుధాకర్,రాస మల్ల రాము,శీలం రామ్మోహన్ రెడ్డి,మాగాపురాజు,కుంద వరపు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.




# కొమరం భీంకు ఘన నివాళులు



**పినపాక, అక్టోబర్ 29(మనం న్యూస్ ):** పినపాక మండల వ్యాప్తంగా కొమరం భీం వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం కొమరం భీం విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం నిజాం సర్కారుపై పోరాడిన గిరిజన పోరాట యోధుడు కొమరం భీం అని కొనియాడారు. కొమురం భీం స్ఫూర్తితో ఆదివాసీ హక్కులను సాధించడానికి ప్రతి గిరిజన పొరుడు నడుం భిగించాలన్నారు. ఏజెన్సీలో గిరిజన హక్కులను కాపాడుకోవాలని అన్నారు. జానంపేట, ఈ బయ్యారంలో గల కొమరం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంతేకాక పలు గ్రామాలలో కొమరం భీమ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుబ్బ గోవర్ధన్, నరసింహ రావు, రమేష్,రాము, వాసు, శంకర్, చందు, పలువురు పాల్గొన్నారు.

## పిఓ ఏపీఓలకు శిక్షణ తరగతులు

**– జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 29 (మనం ప్రతినిధి):** నేటి నుంచి వచ్చే నెల ఒకటవ తేదీ వరకు పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు విధులు కేటాయించిన పిఓ, ఏపీఓలకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించనున్న శిక్షణ తరగతులకు విధిగా హాజరుకావాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియపై పిఓ, ఏపిఓలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, విధులు కేటాయించిన సిబ్బందికి ఇప్పటికే సమాచారం అందించామని, ఎలాంటి మినహాయింపు లేదని, తప్పని సరిగా శిక్షణా తరగతులకు హాజరుకావాలని ఆమె స్పష్టం చేశారు. విధులకు గైర్హాజరైనట్లయితే ఎన్నికల సంఘ నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఉదయం 8.45 గంటలకు నిర్దేశించిన సమయంలోగా పీవోలు, ఏపీవోలు వారికి కేటాయించిన శిక్షణ కేంద్రాలకు చేరుకోవాలని ఆమె సూచించారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు చాలా విలువైనదని, అలాంటి బృహత్తరమైన ఎన్నికల ప్రక్రియకు విధుల నిర్వహణలో మీరందరు భాగస్వాములు అవుతున్నందుకు అభినందించారు. సోమవారం నుండి ప్రారంభవుతున్న పిఓ, ఎపిఓ శిక్షణ కార్యక్రమానికి జారీ చేయబడిన పిఓ, ఎపిఓల ఆర్డర్ కాపీ జిరాక్స్, ఓటర్ ఐడి కార్డ్ జిరాక్స్ తప్పనిసరిగా వెంట తెచ్చుకుని పోస్టల్ బాలట్ కొరకు సంబందిత అధికారులకు అందచేయాలని ఆమె పేర్కొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గానికి మాత్రం మూడు రోజులు, మిగిలిన ఇల్లందు, పినపాక, అశ్వారావుపేట, భద్రాచలం నియోజక వర్గాలకు రెండు రోజులు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు.

## 13 మంది పేకాట రాయుళ్ల అరెస్టు



**భద్రాచలం, అక్టోబర్ 29( మనం న్యూస్):** భద్రాచలం పట్టణంలో పేకాట శిబిరంపై దాడి చేసి 13 మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన భద్రాచలం పట్టణ శివారు ప్రాంతంలో ఆదివారం చోటుచేసుకుంది. భద్రాచలం టౌన్ సీఐ నాగరాజు రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శివారు ప్రాంతంలో పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కొత్తగూడెం సీసీఎస్ పోలీసులకు సమాచారం అందింది. సంయుక్త దాడి లో ఈమేరకు 13 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.1 లక్ష 28 వేల 620 లు నగదు, 13 మొబైల్స్, 11 ద్వీచక్ర వాహనాలు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# దళిత బంధు పైలట్ ప్రాజెక్టు కోసం కృషి చేస్తా

... ప్రతి ఇంటికి సంక్షేమం అంటే గుర్తొచ్చేది కేసీఆర్
...కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు తప్పవు
... బాణోత్ మదన్ లాల్



**వైరా టౌన్, అక్టోబర్ 29(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమం ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేశారని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ అన్నారు. శనివారం రాత్రి వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులో కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య ఆధ్వర్యంలో జరిగిన ఇందిరానగర్ కాలనీ ఆత్మీయుల సమ్మేళనం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మదన్ లాల్ కు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ వైరా కొణిజర్ల మండలాల్లో అధికంగా దళితులు ఉన్నారని ఈ రెండు మండలాలను దళిత బంధు పైలెట్ ప్రాజెక్టుగా చేయడంతో పాటు వైరా నియోజకవర్గ మొత్తాన్ని దళిత బంధు పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారితో మాట్లాడి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సంక్షేమం అంటే తొలిత గుర్తుకొచ్చేది ముఖ్యమంత్రి కేసీఆర్ పేరు అని తెలిపారు .తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఒక్కరూ ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి వివరించాలని అన్నారు .అదేవిధంగా త్వరలోనే మరల బీఆర్ఎస్ గవర్నమెంట్ ఏర్పడిన వెంటనే తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్నబియ్యాని సరఫరా చేయడం జరుగుతుందని. దళిత బంధు పథకం ద్వారా ఆర్థికంగా దళిత కాలనీలు అభివృద్ధి చెందటమే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయం అని అన్నారు. మహిళల అభివృద్ధి కోసం సౌభాగ్య లక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టడం జరుగుతుందని తెలిపారు .రైతుల సంక్షేమం కోసం పాటుపడే ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలా రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా అని ప్రశ్నించారు. కళ్యాణ లక్ష్మి పథకంతో ఆడపిల్లల పెళ్లికి అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని తెలిపారు. ఉచిత కరెంటు నిరంతరాయంగా ఇస్తు కరెంటు కొతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని. రైతుబంధు రైతు బీమా ప్రాజెక్టుల నిర్మాణంతో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని ,కెసిఆర్ కిట్టు అందించారని ,ఇలా చెప్పుకుంటు పోతే ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకం అందించిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేను నా కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మదన్ లాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, బీఆర్ యస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు,,మద్దెల రవి, పమ్మి తిరుమలరావు, మాదినేని దుర్గాప్రసాద్, మాచర్ల ఆదినారాయణ, అప్పం సురేష్ పలువురు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సన్నద్ధమవుతున్న కేసిఆర్ సభ వేదిక

నిర్మాణ పనుల్లో బిఆర్ఎస్ నేతలు బిజీ



**కల్లూరు అక్టోబర్ 29( మనం న్యూస్):** బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు బహిరంగ సభ మండల కేంద్రంలోని మారుతీ నగర్ నందు నవంబర్ ఒకటో తారీకు జరుగుతున్న సందర్భంగా కేసీఆర్ సభ ప్రాంగణ సభాస్థలిని, సమావేశ వేదిక ఏర్పాట్లను మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాలెపు రామారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండల నాయకుల పర్యవేక్షణలో ముమ్మరం చేస్తున్నారు. బహిరంగ సభ సమయం దగ్గర పడుతుండడంతో నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక జర్మనీ టెక్నాలజీ తో బెంగాలీ నైపుణ్యం గల కూలీలతో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి . ఈ సభకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లను తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కొరకప్పు ప్రసాద్, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, ఏఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు కమ్లి , సిహెచ్ కిరణ్, బిఆర్ఎస్ నాయకులు బొప్పన రామారావు, సర్పంచ్ నందిగాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కాంపెల్లి వెంకటి కీ నివాళి అర్పించిన బాణోత్ మదన్ లాల్



**వైరా టౌన్, అక్టోబర్ 29(మనం న్యూస్):** వెరా మున్సిపాలిటీ పరిధిలో 11 వార్డు సోమవారంలో బిఆర్ఎస్ నాయకుడు కాంపెల్లి వెంకటి గుండె పోటు తో మరణించిన విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గం బీఆర్ యస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సోమవారం గ్రామం వచ్చి వెంకటి భౌతిక ఖాయం వద్ద పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం వెంకటి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళి అర్పించిన వారి లో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహనరావు,వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు,భుమత క్రిష్ణా మూర్తి,లయన్ పాస్ట్ గవర్నర్ బీఆర్ యస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణా,పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి,పట్టణ మహిళ అధ్యక్షురాలు బాణోత్ సక్కుబాయి,వేందరవెంట్ల శ్రీనివాస్ రావు, కౌన్సిలర్ దారెల్లి పవిత్ర కుమారి,కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య,దొంతేబోయన వెంకటేశ్వర్లు,వ మాదినేని ప్రసాద్,చింతనిప్పు మురళి,గోళ్ళపుడి హరినాథ్ బాబు,సాదం రామారావు,ఏదునురి శ్రీనివాస్ రావు, కో ఆప్షన్స్ సభ్యుడు బీబా,పమ్మి తిరుమల రావు,దొంతేబోయన గోపి,నారపోగు కిరణ్,,బోగ్గుల శ్రీనివాస్ రెడ్డి,ముల దుర్గా,,యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు చల్లా సతీష్,వల్లేపు రాము,మనోహర్,దాసరి శ్రీనివాస్ రావు,కొల్లి నాగేశ్వరరావు,అమరబోయన రమేష్,దురిశెట్టి క్రిష్ణా మూర్తి,షేక్ నాగులు మీరా,ముత్యాల దర్మయ్య,కొల్లి వెంకటేశ్వం రావు,దురిశెట్టి వెంకటేశ్వరావు,దారెల్లి సైదులు,అనుమెలు సైదులు ,పూర్ణకంటి రాముడు తదితరులు ఉన్నారు.

# కొమరం భీమ్‌కు ఆదివాసీల ఘన నివాళి



**కొత్తగూడెం, అక్టోబర్ 29 (మనం ప్రతినిధి) :** కొమరం భీం ఫౌండేషన్ ఆదివాసి సంఘం జిల్లా నాయకులు తెల్లం నరసింహారావు దొర ఆధ్వర్యంలో ఆదివారం కొమరం భీం వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా కొమరం భీమ్ పౌండేషన్ చైర్మన్ బచ్చల లక్ష్మయ్యచే ఆదివాసి జెండాను ఎగరవేసి గోండు బొబ్బిలి పులి కొమరం భీం కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆదివాసి జిల్లా నాయకులు తెల్లం నరసింహారావు దొర మాట్లాడుతూ తిరుగుబాటుతో రగిలిన మహా అగ్నిగోళం.. కొమురం భీం జీవితం 'జల్-జంగల్- జమీన్' అనే నినాదంతో దండుకట్టి పోరుబాట సాగించిన ఆదివాసీ విప్లవ వీరుడు కొమురం భీం అని ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని యువతకు సూచించారు. ఎక్కడ పీడన ఉంటుందో అక్కడే సేచ్ఛా- హక్కుల కోసం గొంతుక లేస్తుందని, ఎక్కడ అణిచివేత ఉంటుందో అక్కడే తిరుగుబాటు మొదలవుతుందని, ఎక్కడైతే నియంతృత్వం ఉంటుందో అక్కడే నిజమైన నాయకత్వం పురుడుపోసుకుంటుందని, అనీ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సోడె శ్రీరామ్ , కోడెం సీతా కుమారి ఎక్స్ ఎంపీపీ , బచ్చల లక్ష్మయ్య , తెల్లం. నరసింహారావు, బూరం రమేష్,తెల్లం. మహేష్,వాకాదని.వీరభద్రరావు యాదవ్,వూకే వీరభద్రం, బోర్ర సంజీవ్, లెనిన్, గోపాలరావు ఎంఎల్ పార్టీ, అన్ని గ్రామాల నుండి కొమరం భీం ఫౌండేషన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ వస్తేనే ముస్లింలకు న్యాయం

## మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ ఖాజామియా



**నేలకొండపల్లి, అక్టోబర్ 29(మనం న్యూస్):** రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ముస్లింలకు సరైన న్యాయం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి చూపు కాంగ్రెస్ పార్టీ వైపే ఉందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ ఖాజామియా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మైనార్టీ సెల్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుటుంబ పాలనతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ విసుగు చెందారన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి వేల కోట్ల రూపాయలు దోపిడీ చేశారన్నారు. కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా రాష్ట్రంలో టిపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వం పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారని తద్వారా కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుని పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తుందన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. 6 గ్యారంటీలు కాంగ్రెస్ పార్టీని గ్యారంటీగా అధికారంలోకి తీసుకొస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అందులో భాగంగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొంగులేటి శీనన్నను ముస్లింలంతా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మైనారిటీ సెల్ నాయకులు ఎస్కే సుభాన్, ఎస్.కె మదార్, అహ్మద్, నజీమాబేగం, ఇమ్రాన్, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# హీరా మాన్ తండాలోబీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి...



**కూసుమంచి, అక్టోబర్ 29 (మనం న్యూస్)** : కూసుమంచి మండలం హీరామన్ తండాకు చెందిన సర్పంచ్ మూడు కోట్యా, వార్డు మెంబర్లు మూడు రవి, తేజావత్ బుజ్జి శ్రీనుతో పాటు మరికొంతమంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లోకి చేరారు. మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు ఆధ్వర్యంలో చేరిన వీరందరికీ పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎస్ఆర్ కన్వెన్షన్లో జరిగిన ఓ కార్యక్రమంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# కమల రాజు విజయాన్ని కాంక్షిస్తూ ముమ్మరంగా ప్రచారం

**మధిర, అక్టోబర్ 29(మనం న్యూస్):** మధిర మండలం బుచ్చిరెడ్డి పాలెం గ్రామంలో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు , మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం నిర్వహించారు. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల పోలింగ్ లో కారు గుర్తుపై ఓటేసి లింగాల కమల రాజు ని  ఆశీర్వదించాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు  కోరారు ఆదివారం నాడు సాయంత్రం మధిర మండలం బుచ్చిరెడ్డి పాలెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖల ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోని అందించి లింగాల కమల్ రాజు విజయాన్ని కాంక్షిస్తూ ఓటును అభ్యర్థించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, కేసిఆర్ కిట్, 24 గంటల విద్యుత్ సరఫరా, రైతన్నలకు ఉచిత విద్యుత్, కుల వృత్తుల వారికి అవసరమైన సంక్షేమ పథకాలకు మద్దతుగా నిలిచేందుకు కారు గుర్తుపై ఓటేసి లింగాల కమల్ రాజు ని శాసనసభ్యునిగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. అలానే మరోసారి ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్యాస్ సిలిండర్లు అర్హులైన పేద మహిళలందరికీ రూ.400/- రూపాయల కే అందించడం జరుగుతుందని, అన్నపూర్ణ పథకం కింద తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్య రక్ష కింద 15 లక్షల వరకు ఆరోగ్యశ్రీని వర్తింపజేయడం



జరుగుతుందన్నారు కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా కింద ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని సౌభాగ్య లక్ష్మి అనే పథకం ద్వారా అర్హులైన మహిళలందరికీ నెలకు 3000 రూపాయల జీవన వృత్తి అందించడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మనతో కలిసి జిల్లా కలెక్టర్ వద్దకు సహా పలువురు అధికారుల వద్దకు వచ్చి ఆ సమస్య పరిష్కారానికి కృషిచేసిన నాయకుడు లింగాల కమల్ రాజుని గుర్తు చేశారు.నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ గ్రామాల్లో పర్యటించి గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన లింగాల కమల్ రాజు కి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మధిర మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి ,యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ కూన నరేందర్ రెడ్డి సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు ఉద్యమాలు ముందుకు తీసుకువెళ్లడంలో యువత ముందు ఉండాలి

## ఐలూ ఆల్ ఇండియా నాయకులు కొల్లి సత్యనారాయణ

**తిరుమలాయపాలెం అక్టోబర్ 29 (మనం న్యూస్) :** కమ్యూనిస్టు ఉద్యమాలు ముందుకు తీసుకువెళ్లడంలో నేటి యువకులు ముందుండాలని ఐలూ ఆలిండియా నాయకులు కొల్లి సత్యనారాయణ  పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ నాయకుడు కల్లూరు వాసయ్య మూడవ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. కామ్రేడ్ కల్లూరు వాసయ్య మొదటినుండి కమ్యూనిస్టు పార్టీ పట్ల అంకితభావంతో చేశారని ఆయన తెలిపారు సమాజంలో వచ్చినటువంటి మార్పులు కమ్యూనిస్టులని వీక్ చేయడంలో బాగా ముందుకు వెళ్లిందని భావించాల్సి వచ్చిందన్నారు. సోషలిజం సెక్యులరిజం ఇటువంటివన్నీ కూడా భారత దేశంలో ఈ ప్రజాస్వామ్యాన్ని మనం నిలబెట్టుకుంటే తప్ప రాబోయే భవిష్యత్ తరాలకి ఈ రాజ్యాంగం లేకపోతే మన హక్కులను కాపాడుకోలేని పరిస్థితి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునే బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వా సయ్య కుమారుడు ప్రముఖ లాయర్



కల్లూరు శరత్  సిపిఐ ఎంఎల్ ప్రజా పందా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఎంఎల్ మండల కార్యదర్శి కమ్మ కోమటి నాగేశ్వరరావు సిపిఎం గ్రామ కార్యదర్శి పప్పుల ఉపేందర్ ఈ సభకు సిపిఎంఎల్ కార్యదర్శి శరత్ పులుగుజ్జు వెంకట స్వామి అధ్యక్షత వహించారు అరుణోదయ కళాకారులు కళారూపాలు ప్రదర్శించారు



# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హామీల అమలు

**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 29 ( మనం న్యూస్ ) :**
కాంగ్రెస్ అధ్యక్షులు కొత్రపాటి సాల్మన్ రాజు అధ్యక్షతన సత్తుపల్లి పట్టణంలోని కొమ్మేపల్లి కాలనీలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు ప్రజలతో మమేకమై గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 హామీల గ్యారెంటీ కార్డులను ప్రతి ఇంటికి అందజేసి, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తుందని తెలుపుతూ ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అభయ హస్తం 6 హామీల గ్యారంటీలను అమలుచేస్తామని తెల్పుతూ వచ్చే ఎన్నికలలో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, నియోజకవర్గ ఎస్టి సెల్ అధ్యక్షులు హలావత్ వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ మున్వర్ హుస్సేన్, నరుకుళ్ళ శ్రీను, రాయల కోటేశ్వరరావు,బండి గోపాల్ రెడ్డి,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కుమారి, ఫయాజ్, జొన్నలగడ్డ శ్రీనువాసరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి

**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 29 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి మండలం సదాశివునిపాలెం గ్రామములో వాల్మీకి జయంతి జరిగింది. వాల్మీకి బోయ సంఘ సభ్యులు, కేకు కట్ చేసి, స్వీట్ స్ పంపిణి చేసినారు. ముఖ్య అతిది గా సర్పంచ్ తుంబూరు సరస్వతి హాజరు అయినారు. ఈ సందర్బంగా వారు వాల్మీకి బోయాలను ఎస్టి గా పరిగణలోకి తీసుకోవాలి అని వారు ప్రభుత్వం నకు విజ్ఞప్తి చేసినారు, సంఘ సభ్యులు, సాకి శరబయ్య, సాకి వెంకటేష్, సాకి వెంకయ్య, కనికంటి వెంకటేశ్వరరావు, కనికంటి శ్రీను, సాకి కొండలు, సాకి శ్రీనివాసరావు, నల్లబోతుల నాగరాజు, సాకి నాగేశ్వరావు, కిష్టా శివ ప్రసాద్, కిష్టా కళ్యాణి స్వామి, తూకడుద్ది, మరేశ్వరరావు, నాగలక్ష్మి, చొప్పరి మరేశ్వరారావు, చొప్పరి శ్రీను, ధనమ్మ, గ్రామ పెద్దలు, తుంబూరు దామోదర్ రెడ్డి, మందపాటి సూరప్రకాశరెడ్డి, కాలనేని వెంకటేశ్వర్రావు, ఆళ్ళ రమేష్,తదితరులు పాల్గొన్నారు,

# బిఆర్ఎస్‌లో చేరికలు

**నేలకొండపల్లి అక్టోబర్ 29 (మనం న్యూస్):** నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామంలో 14 కుటుంబాలు బీ ఆర్ ఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య సమక్షంలో బి ఆర్ పార్టీలో చేరడం జరిగింది. వారందరికీ



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మాయమాటలను ప్రజలు నమ్మో పరిస్థితుల్లోలేరని.. అభివృద్ధి వైపే అడుగులు వేస్తున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇంకా ఇంతకు మించి  రెట్టింపు చేరికలు ఉంటాయని, ఈ ఎన్నికల్లో బంపర్ మెజారిటీ సాధించి పాలేరు సత్తా చాటుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య. సహకార సంఘం చైర్మన్ కోటిసైదా రెడ్డి. ఎంపీపీ వజ్జా రమ్య. మార్కెట్ చైర్ పర్సన్ నంబూరి శాంత ,కమదాన ప్రవీణ్, కొత్త కొత్తూరు పార్టీ నాయకులు సాగి రామారావు, దేవరశెట్టి రాము , దేవరశెట్టి మురళి ,పగిడిమర్రి అజయ్ ,కాసాని వెంకటేష్ ,వల్లి పైరు ప్రవీణ్, గూగులోతు నాగయ్య ,శెట్టిపల్లి నరసింహారావు రావెళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విజయాన్ని కాంక్షిస్తూ పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

## పాల్గొన్న మల్లు నందిని



**మధిర, అక్టోబర్ 29(మనం న్యూస్):** మధిర పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా ఆధ్వర్యంలో పలు చర్చిలలో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క విజయాన్ని కాంక్షిస్తూ సతీమణి మల్లు నందిని విక్రమార్క రాబోయే ఎన్నికల్లో భట్టి విక్రమార్క  విజయం సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గురువుల ఆశీర్వాదనాలు పొందారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొండితోక సుధాకర్, యన్నం కోటేశ్వరరావు, టీవీ రెడ్డి , సురేష్, దారా బాలరాజు, రాజేందర్, పారుపల్లి విజయ్ కుమార్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నాయకన్ గూడెం చెక్ పోస్ట్ వద్ద రూరల్ ఏసీపీ బస్వారెడ్డి ముమ్మర తనిఖీలు

**కూసుమంచి, అక్టోబర్ 29(మనం న్యూస్) :** ఎన్నికల నేపథ్యంలో కూసుమంచి మండలం లోని నాయకన్ గూడెం పోలీసు చెక్ పోస్ట్ వద్ద ఆదివారం ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి,సిఐ జితేందర్ రెడ్డి,ఎస్ఐ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలను,అంబులెన్స్ లను, తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ బస్వారెడ్డి మాట్లాడుతూ వాహనాల్లో నగదు,బంగారం,మధ్యం సరఫరా చేయరాదన్నారు. నగదు,బంగారం కు సరైన పత్రాలు చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కంది జితేందర్ రెడ్డి, ఎస్సై రమేష్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చెక్ పోస్టుల్లో  ముమ్మర తనిఖీలు

**భద్రాచలం, అక్టోబర్ 29 (మనం న్యూస్ ) :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి డబ్బు, మద్యం అక్రమ తరలింపులు కొనసాగుతుంటాయనే నేపథ్యం లో పట్టణంలో ఏర్పాటు చేసిన నాలుగు చెక్ పోస్టులు వద్ద పోలీసులు వాహన తనిఖీలు పకడ్బందీగా చేపడుతున్నారు.  సిబ్బంది ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఇప్పటికే  హెచ్చరించగా, ఆదివారం పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ లో గల ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద  టౌన్ సీఐ నాగరాజు రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖీలలో పాల్గొంటున్న పట్టణ పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేయాలని, ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే వదిలి పెట్టాలని ఆయన తెలిపారు.

# పొట్టా వారి ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్న తాటి

**దమ్మపేట, అక్టోబర్ 29 (మనం న్యూస్ ) :** అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో పొట్టా రాజులు మనుమరాళ్ళ తేజ శ్రీ, షణ్ముఖ విష్ణుప్రియ ల ఓణీల అలంకరణ వేడుకలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన



కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో సుంకవల్లి వీరభద్రరావు అంకిత మల్లికార్జున్ రావు  తాటి చిన్న వెంకటేశ్వర్లు ముస్తఫా డాక్టర్ సత్తిబాబు  మైలవరపు మల్లి పాల్గొన్నారు.

# సోషల్ మీడియా సత్తా చాటాలి

## విజయం మనదే.. మెజార్టీ కోసమే ఎన్నికలు

### పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



**మణుగూరు అక్టోబర్ 29 (మనం న్యూస్) :** ఈ నెల రోజులు ఇక మనకు యుద్ధమేనని, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సత్తా చాటాలని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో విజయం మనదేనని, మెజార్టీ కోసమే ఎన్నికలు వరకు వేచి చూస్తున్నామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. మణుగూరు మండల, టౌన్ సోషల్ మీడియా ప్రత్యేక సమావేశం ఆదివారం మణుగూరులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు యాంపాటి సందీప్ రెడ్డి అధ్యక్షన నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు మండలంలో 66బూత్ స్థాయిలో సోషల్ మీడియా కమిటీ ఎంపిక చేశారు. అనంతరం మణుగూరు టౌన్ సమన్వయకర్తలుగా తాళ్లపల్లి నాగరాజు, బానోత్ పుష్పలత, రూరల్ సమన్వయ కర్తలుగా డేగల సంపత్‌కుమార్, చెలికాని రామకృష్ణ నియామకం చేశారు. ముందుగా ఈ ముప్పై రోజులు రేగన్న గెలుపుకోసమే మా ఆరాటం.మా పోరాటం సోషల్ మీడియా ప్రచారంలో నేటి నుంచి ఒకపై యుద్ధమే.అన్న ప్రతిజ్ఞను సోషల్ మీడియా సభ్యులతో చేయించి సోషల్ మీడియా వారియర్స్‌లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే అధికారమని, ఎన్నికల ప్రచారంలో సోషల్ మీడియాదే కీలక పాత్ర ఉంటుందని, ప్రతి బూత్ స్థాయికి చేరేలా ప్రణాళిక సిద్ధం చేయాలని, అనవసర చర్చలు కాకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలు తెలిసేలా పోస్టులు ఉండాలని తెలిపారు. ఈ ఎన్నికల్లో అభివృద్ధికి.. కపట నాటకానికి మధ్య జరుగుతున్నాయని, బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. మూడో సారి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ రావడం ఖాయమని, పినపాకలో బంపర్ మెజార్టీతో గెలవబోతున్నామని పేర్కొన్నారు. సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి మాట్లాడుతూ.. ఈ ముప్పై రోజులు పినపాకలో రేగన్న గెలుపే లక్ష్యంగా శ్రమించాలన్నారు. ప్రభుత్వ పథకాలను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రచారం చేయడంలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. పినపాక నియోజకవర్గంలో రేగా కాంతారావు చేసిన అభివృద్ధి పనులపై ప్రతి గడపకూ చేరేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం పినపాక నియోజకవర్గ అధ్యక్షులు మట్టపల్లి సాగర్ యాదవ్, మండల టౌన్ ప్రెసిడెంట్ కాత్రగడ్డ మారోజు రమేష్, రూరల్ అధ్యక్షులు సురేందర్ పటేల్, రేగా సోషల్ మీడియా వారియర్స్ గుంటక ఏషవ్, పాయం నామా నర్సింహా, గుంటక ప్రవీణ్, పిల్లి అఖిల్ కుమార్, సిరికొండ సంగీత్, ఎస్‌కె బాజీ, బానోత్ అనూష, మెగరం యువరాజు, తోటమళ్ల శివశంకర్ తదితరలు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా : తెల్లం

### తెల్లం సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన 50 కుటుంబాలు



**చర్ల, అక్టోబర్ 29:( మనం న్యూస్) :** చర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు బిఆర్ఎస్ యువ నాయకులు బోళ్ల వినోద్ ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆదివారం భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావుసమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన తెల్లం వెంకట్రావు, అనంతరం అయన మాట్లాడుతూ యావత్తు దేశం తెలంగాణ వైపు చూస్తున్నదని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే తిరిగి బీఆర్ ఎస్ పార్టీకి పూర్తి మద్దతు తెలుపాలన్నారు.



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమపథకాలను అందిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు మానే రామకృష్ణ, రమేష్ గౌడ్, మండల అధ్యక్షులు సోయం రాజారావు, ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, ఎంపీపీ కోదండరామయ్య, సర్పంచ్ కాపుల కృష్ణార్జున్ రావు,ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షులు కాకి అనిల్, మాజీ ఎంపీటీసీ ఆలం ఈశ్వర్, సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు,ఎస్డి అజీజ్,కాపుల నాగరాజు, బ్రహ్మానందరెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ పంజా రాజు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బూటకపు అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించండి

**చర్ల అక్టోబర్ 29( మనం న్యూస్ ):** నోటుతో ఓటును కొనే బూటకపు అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాలంటూ మావోయిస్టు పార్టీ చర్ల- శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ పేరిట సోషల్ మీడియా వేదికగా ఆదివారం లేఖ విడుదల చేయడం జరిగింది. లేఖలో 5 సంవత్సరాలకు కొకసారి జరిగే నాటకీయ రాజకీయ క్రీడ దగ్గరపడుతుండడంతో పార్లమెంట్ పార్టీలన్ని ఒకరినిమించి మరోకరు పోటీపడి హామీల వర్షం గుప్పిస్తున్నారని. డబ్బు, మద్యం పారిస్తూ కులం, మతం అనే దుర్మార్గాలను ఓట్ల కోసం ఉపయోగించు కుంటున్నారని, గెలిచిన అభ్యర్థులను కొని అధికారం చేపట్టనున్నారని పేర్కొనానరు. ఓట్లకు వచ్చే రాజకీయ నాయకులను నిలదీయండని పేర్కొన్నారు. ఎస్సీ-ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని పకడ్బందిగా అమలు చేస్తూ ఆదివాసీ, దళితులపై జరుగుతున్న అన్యాయలను, అత్యాచారాలను హింసను ఆపగలరా.దళితులతో సహా భూమిలేని రైతాంగానికి భూమి ఇవ్వగలరా. ప్రతి మండల సెంటర్ లో మండీలు ఏర్పాటు చేసి పండించిన పంటలకు గిట్టుబాటు ధర, ఉచిత ఎరువులు, సాగునీరు కల్పించగలరా అని ప్రభుత్వ రంగ పరిశ్రమలను, సంస్థలను, ఆస్తులను ప్రయివేటీకరణ చేయకుండా ఆపగలరా? లేఖలో ప్రశ్నించారు. ప్రజలను నిర్వాసితులను చేస్తున్న సామ్రాజ్యవాద, కార్పోరేట్ కంపనీలను అడ్డుకోగలరా? నాణ్యమైన ఉచిత విద్యను అందించగలరా? నిరుద్యోగులకు ప్రభుత్వ పర్మినెంట్ ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు అందించగలరా?, కాంట్రాక్టింగ్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పని చేస్తున్న వారికి పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించగలరా? ప్రతి గ్రామంలో హస్పిటల్ ఏర్పరిచి అర్హత కలిగిన వైద్యులను నిరంతరం అందుబాటులో ఉంచగలరా? ఇలాంటి మౌళికసమస్యలకు గ్యారంటీ ఇవ్వకుండా ఓటు బ్యాంకు కోసం నిరుపయోగ పథకాలను ఉచితంగా కల్పిస్తామంటూ ప్రజలను మోసగించలనుకుంటున్నారని, అలాంటి వారిని నిలదీయాలని లేఖలో పేర్కొన్నారు

## నేటి గ్రీవెన్స్ డే రద్దు....కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, అక్టోబర్ 29(మనం ప్రతినిధి):** నేడు నిర్వహించే గ్రీవెన్స్ డేను అనివార్య కారణములచే రద్దు చేయడం జరిగినదని జిల్లా కలెక్టర్ శశాంక ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజలు తమ విజ్ఞప్తులు దరఖాస్తులు అందించేందుకు కలెక్టర్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ శశాంక తెలిపారు.

## లింగ్యతండాలో అక్రమ మద్యం సీజ్



**గార్ల, అక్టోబర్ 29 (మనం న్యూస్):** అక్రమంగా మద్యం అమ్ముతు పట్టుబడిన మద్యాన్ని గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న పట్టుకొని సీజ్ చేశారు. రాబోయే సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆదివారం మండల పరిధిలోని లింగ్యతండ గ్రామంలో కిరాణ దుకాణంపై దాడి నిర్వహించి అక్రమంగా మద్యం కలిగి ఉన్న బోడ లక్ష్మణ్ పై కేసు నమోదు చేసి 15 బీర్లు క్వాటర్ సీసాలను స్వాధీనపరచుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకన్న మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని ఎవరైనా మండలంలో అక్రమంగా మద్యం కలిగి ఉంటే వారిపై కూడా చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## పాలకుర్తి బరిలో బీసీ సునామీ పార్టీ

### ఓబీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం

### బిసి జాతీయ పార్టీ అధ్యక్షులు చీకటి భూపాల్ గౌడ్

**తొర్రూర్, అక్టోబర్ 29 (మనం న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా అఖిల భారత వెనుకబడిన ప్రజల సునామీ పార్టీ జాతీయ అధ్యక్షుడు చీకటి భూపాల గౌడ్ పోటీ చేస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో గౌడ సామాజిక వర్గం, గొల్ల కురుమలు, పద్మశాలీలు అత్యధికంగా ఉన్నారని అన్నారు. తాను గతంలో 1991 సంవత్సరంలో జనతా పార్టీ తరపున వరంగల్ ఎంపీగా పోటీ చేశానని తన ప్రత్యర్థులైన నెమొరుగొమ్ముల యతిరాజారావు, రామ సహాయం సురేందర్ రెడ్డి అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో పోటీలో ఉన్నానని అన్నారు తాను మహబూబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్, నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన భూపాల గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో దేశంలో బీసీలు అత్యధికంగా ఉన్నప్పటికీ రాజకీయంగా వెనుకబడి అగ్రవర్ణాల చేతిలో కీలుబొమ్మలుగా మారారని అన్నారు.ఓబీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమనీకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని తెలిపారు. ప్రధాన పార్టీలు బీసీలను ఓటర్లుగానే చూస్తున్నాయనే తప్ప వారికి జనాభా దామాషా ప్రకారం ఎంపీ ఎమ్మెల్యే సీట్లు కేటాయించడం లేదన్నారు. జనాభాలో బీసీల వాటా అత్యధికమని, ఆ ప్రజల సహకారంతో గద్దెనెక్కిన ప్రభుత్వాలు వారి ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు.వెనుకబడిన తరగతులకు అధికారం , ఆత్మగౌరవం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కోసం అత్యంత వెనుకబడిన తరగతుల ప్రజల సునామీ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. బీసీల రాజకీయ చైతన్యం కోసం నిరంతరం పోరాడుతానని అందుకోసమే పార్టీని స్థాపించానని అన్నారు . అగ్రవర్ణాల ఆధిపత్యం లో ఉన్న పార్టీలు బీసీలను అణగదొక్కుతున్నాయని దుయ్యబట్టారు. దేశంలో ఓ బీసీలు రాజకీయ శక్తిగా ఎదుగుతున్నారని, వారిలో చైతన్యం కల్పించేందుకే సునామీ పార్టీ ఏర్పాటు చేశామని తెలిపారు. బీసీ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. రాజకీయాల్లో, సమాజంలో మార్పు కోసం ఓబీసీలు ముందుకు రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో బీసీల పార్టీ తరపున పోటీలో ఉన్నట్లు ఆయన తెలిపారు.

## ఎన్నికలలో బిజెపిని గెలిపించుకుందాం

### - కర్నాటక ఎం ఎల్ సి సతీష్

### జిల్లా నాయకులు లక్కినేని సురేందర్ రావు

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 29 (మనంప్రతినిధి)**




ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం లోని కొత్తగూడెం నియోజకవర్గం బీజేపీ పార్టీ ఆత్మీయ సమ్మేళనం లక్కినేని సురేందర్ అద్వర్యంలో బీజేపీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కర్ణాటక రాష్ట్ర బీజేపీ శాసన మండలి సభ్యుడు సతీష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సతీష్ మరియు బీజేపీ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్ రావు మాట్లాడుతూ, భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా మరి ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ కచ్చితంగా కొత్తగూడెం గడ్డ మీద జెండా ఎగురువేస్తుందని పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ఐకమత్యంగా పని చేయాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాయుడు నాగేశ్వరరావు చుంచుపల్లి మండల అద్యక్షుడు, జిల్లా యువ నాయకులు లక్కినేని సాయి కృష్ణ , రవీందర్ లక్ష్మీదేవిపల్లి మండల అద్యక్షుడు, లక్ష్మణ్ అగర్వాల్ కొత్తగూడెం టౌన్ అధ్యక్షుడు , రాజేష్ నాయక్ సుజాత్ నగర్ మండల్ అధ్యక్షుడు , మలోత్ గాంధీ జనరల్ సెక్రటరీ, బాణోత్ రమేష్ , ఎంపిటీసీ స్వాతి , పూర్ణ చందర్ రావు , జిల్లా జనరల్ సెక్రటరీ , సత్యనారాయణ మండల ఉపాధ్యక్షుడు , సాంబ , బాదే తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కష్ట సుఖాలలో తోడుంటా!

### కలిసి కట్టుగా పని చేయండి!!
### తొర్రూరును అభివృద్ధి చేసింది మనమే!
### చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించండి
### ఆత్మీయ, సమీక్ష సమావేశాలలో మంత్రి ఎర్రబెల్లి



తొర్రూరు, అక్టోబర్ 29( మనం న్యూస్): కార్యకర్తలతో నిరంతరం కలిసి ఉంటున్నానని, మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ, మీ వెంటే ఉంటున్నానని, మీరంతా కలిసికట్టుగా పని చేయాలని, తన గెలుపు కోసం ఈ నెల రోజులు పాటు పడితే, వచ్చే 5 ఏళ్ళు తను కార్యకర్తల అభివృద్ధి కోసం పని చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు లో జరిగిన వివిధ గ్రామాల ముఖ్య కార్యకర్తలు, నాయకులతో మంత్రి గ్రావాల వారీగా ఆదివారం ఆత్మీయ సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామాలను అభివృద్ధి చేసింది మనమే. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇవ్వాళ గ్రామాలు అన్ని వౌలిక సదుపాయాలు సంతరించుకున్నాయి. అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయి. ప్రజల వద్దకు పరిపాలనను తీసుక వచ్చాము. తొర్రూరు ను డివిజన్ కేంద్రము చేశాం. మున్సిపాలిటీ ని చేశాం. రూ.150 కోట్లతో తొర్రూరును అభివృద్ధి పరిచాము. అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజల కష్ట సుఖాలలో పాలు.పంచుకున్నం. ఇప్పటిదాకా గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించానన్నారు. ఇక కార్యకర్తల బాగోగులు చూస్తామని హామీ ఇచ్చారు. మన మధ్య ఏమైనా భేదాభిప్రాయాలు ఉంటే పక్కన పెడదాం. కలిసికట్టుగా పని చేద్దాం అని మంత్రి ఉద్బోధించారు. గ్రామాల వారీగా జరిగిన అభివృద్ధిని మంత్రి వివరించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, మన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి అని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కొనుగోటి సోమేశ్వరరావు డైరెక్టర్ కాగ్రాల హరిప్రసాద్ రైతు సమన్వయ కమిటీ మెంబర్ కిషోర్ రెడ్డి సీతారాములు కుర్ర శ్రీనివాస్ ఎన్నమనేని శ్రీనివాస్ మండలాల ఇన్ ఛార్జీలు, పార్టీ మండల, గ్రామాల అధ్యక్షులు, సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డను ఆశీర్వదించాలి.. ఎర్రబెల్లికి ఓటమి రుచి చూపాలి

### – ఝాన్సీ రెడ్డి వదిలిన బాణం యశస్విని రెడ్డి
### – కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు, అక్టోబర్ 29 (మనం న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గానికి సేవ చేసేందుకు వచ్చిన ఆడబిడ్డను ఆశీర్వదించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డితో కలిసి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదివారం హైదరాబాదులో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పాలకుర్తిలో కాంగ్రెస్ గెలుపు అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఓటమి రుచి చూపేందుకు తన మద్దతు ఉంటుందని రేవంత్ రెడ్డి ఝాన్సీ రెడ్డికి తెలిపారు.ప్రచారంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గానికి వస్తానని టీపీసీసీ చీఫ్ హామీనిచ్చారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.... తనకు పౌరసత్వం రాకుండా చేస్తే ఫ్లైట్ ఎక్కి అమెరికా వెళతానని అనుకున్నాడు కాని తనెంత పట్టుదలగా ఉన్నానో గుర్తించలేదన్నారు. కాంగ్రెస్ లో చేరిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఎర్రబెల్లిని భయపెట్టేందుకే తాను వచ్చానన్నారు. ఎర్రబెల్లి ఇక్కడ 30 ఏళ్ల నుంచి ఎమ్మెల్యేగా పని చేస్తుంటే 26 ఏళ్ల నా చిన్న కోడలు యశస్విని చేతిలో ఓడిపోబోతున్నారన్నారు. తాము రాజకీయాల్లోకి వచ్చింది డబ్బు సంపాదించుకునేందుకు కాదని సేవ చేసేందుకు మాత్రమే అన్నారు. కాంగ్రెస్ చేసిన అభివృద్ధే తప్పా ఎర్రబెల్లి ఇన్నేళ్లలో చేసిందేమి లేదన్నారు. బీఆర్ఎస్ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఆరు గ్యారంటీ స్కీంల తో ఎంతో ప్రయోజనం చేకూరతుందన్నారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రజలకు తన జీవితం అంకితం చేసేందుకు పురిటి గడ్డకు వచ్చానని, ఎర్రబెల్లి పౌరసత్వం ఆపడం వల్ల నాతో పాటు నా కోడలు యశస్విని రెడ్డి ని సైతం ప్రజా సేవకు అంకితం చేసేందుకు ముందుకు వచ్చామన్నారు. మీ ఆశీర్వాదం అందించి గెలిపిస్తే ప్రతిక్షణం మీ కోసమే పని చేస్తానని వచ్చే జీతాన్ని సైతం ప్రజా అభివృద్ధికి ఖర్చు చేస్తానన్నారు. తాను వదిలిన బాణం యశస్విని రెడ్డి అని, పాలకుర్తిలో మంత్రికి చెమటలు పట్టిస్తానని తెలిపారు.కార్యకర్తలు అహర్నిశలు కృషిచేసి కాంగ్రెస్ గెలుపుకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ, యశస్విని రెడ్డి భర్త రాజా రామ్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్ళు!... : ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**మరిపెడ, అక్టోబర్ 29(మనం న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గం ప్రజలే నా దేవుళ్ళని వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం మరోసారి కల్పించాలని డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని గిరిపురం గ్రామంలో శాస్త్రి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 150 మంది కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ లోకి చేరారు. వారికి టిఆర్ఎస్ కండువాలు కప్పి గణ స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ! టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి టిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో నిలబడేందుకు నాయకులే కరువయ్యారన్నారు. ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ను ముఖ్యమంత్రిగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెద్ద బోయిన జనార్ధన్ ,వెంకన్న, బద్రు, లింగయ్య, నెహ్రూ ,భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# మనం
# మహబూబాబాద్

## పార్టీలకతీతంగా పని చేస్తాం

### టికెట్ కోసం ప్రయత్నించిన వాళ్ళమంతా
### ఒక్క కుటుంబ సభ్యులమే
### మహబూబాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి
### డాక్టర్ మురళి నాయక్





**మహబూబాద్, అక్టోబర్ 29 (మనం న్యూస్) :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా పంపిణీ చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని మహబూబాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. 27వ తేదీ శుక్రవారం సీటు ఖరారు చేసుకున్న మురళి నాయక్ ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో అడుగు పెట్టాడు నెల్లికుదురు మండలం నుండి గూడూరు మండలం మీదుగా మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకొని మహబూబాబాద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి ఆయన మాట్లాడారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో గత ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు వారి వారి పార్టీలకే సంక్షేమ పథకాలు కేటాయించి సామాన్య ప్రజలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ పథకాలు నప్పుడు ప్రజలకు అన్ని విధాలుగా చేరే విధంగా చేసినప్పుడే ప్రజాప్రతినిధిగా నిలబడగలుగుతారని అన్నారు. సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గర పడుతున్న సందర్భంగా సోమవారం నుండి ప్రచారానికి మిగతా సీనియర్ కాంగ్రెస్ నాయకులను ప్రజాప్రతినిధులను సర్పంచ్లను కలుపుకొని సమావేశమై అందరు కలిసికట్టుగా ప్రజల వద్దకు వెళ్దామని అన్నారు. సీటు ప్రయత్నంలో బేధాలు తప్ప ఇతర తరహా ఇలాంటి భేదాలు లేవని ఆయన చెప్పారు. అధిష్టానం నిర్ణయించిన మేరకు అందరం కలిసికట్టుగా పని చేసి ప్రజాక్షేత్రంలో ముందుంటామని అన్నారు తారతమ్య బేధాలు లేకుండా అర్హులైన ప్రతివారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ మీద ఉందని రేపు అదే జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఉమా మురళి నాయక్ సర్పంచులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి చేరికలు



**గూడూరు, అక్టోబర్ 29(మనం న్యూస్):** మండలంలోని కలకత్తా తండా, కేస్య తండ గ్రామ నివాసితులు అయిన వాంకుడోత్ సోమన్న, ధారావత్ గోల్య, వాంకుడోతు శ్రీను, వాంకుడోతు శంకర్, ధారావత్ దుద్య, వాంకుడోత్ సురేష్ వారు బీజేపీ, బిఆర్ఎస్ పార్టీకి క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, బ్లాక్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చంటి స్వామి, సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న, సమ్మెట శ్రీనివాస్, ఎలమందల శ్రీను, మాజీ టౌన్ అధ్యక్షులు రసూల్, గూడూరు టౌన్ అధ్యక్షులు యాకయ్య, వాంకుడోత్ కొమ్మాలు, రాసమల్ల రాములు, కేశ్య తండ నాయకులు కిషన్, శ్రీను, నూనావత్ శ్రీకాంత్, సూర గంగయ్య, భూక్య సుందర్, ఎస్టీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు కొర్ర దేవా నాయక్, బిసి సెల్ మండల అధ్యక్షుడు రాజులపాటి యాకయ్య, తంగెళ్ళపెల్లి కృష్ణ, సూర శ్రీను, ధరంసోత్ బాలు, తేజావత్ నరేష్, నూనావత్ శ్రీను, షాజహన్, వల్లేపు నాగరాజు, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు, అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం సీజ్




**తొర్రూర్ అక్టోబర్ 29 (మనం న్యూస్):**తొర్రూరు పట్టణ కేంద్రంలో అన్నారం రోడ్డులో వెహికల్ చెకింగ్ చేస్తున్న క్రమంలోఅక్రమంగా తరలిస్తున్న మద్యం 7000 రూపాయల విలువ గల బాటిళ్లను సీజ్ చేసి కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.